**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
తెలుగు దినపత్రిక

RNI / APTEL/2015/64956

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 31-07-2025 | సంపుటి : 11 | సంచిక : 178 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ముగిసిన చంద్రబాబుసింగపూర్పర్యటన

**నాలుగు రోజులపాటుపెట్టుబడులే లక్ష్యంగా చర్చలు**
**పలు సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఒప్పందాలు**
**పర్యటన ముగించుకుని బయలుదేరిన బాబు బృందం**



అమరావతి,జూలై30: పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహ ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు– అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ–, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ–సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు– అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14–15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు. మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టు–బడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టు–బడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు– సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ–, ఏఐ, ఫినటెక్, మారి–టైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు.

దీంతో పాటు– సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టు–వాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది. మొత్తం పర్యటనలో సింగపూర్లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు– సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు.

## రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న నంద్యాల కలెక్టర్




మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ మఠంలో రాఘవేంద్ర స్వామిని నంద్యాల జిల్లా కలెక్టర్ విజయ కుమారి దర్శించుకున్నారు. మఠం సూపరిండెంట్ అనంత్ పురానిక్ స్వామి ఆమెకు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ ముందుగా మంచాలమ్మను దర్శించుకొని అనంతరం మూల బృందావనంలో మొక్కులు తీర్చుకున్నారు. ఆమెతో పాటు ఎమ్మార్వో రమాదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జనార్ధన్ స్వామి ఉన్నారు.


## ఏపీలో చిప్ డిజైన్ సెంటర్ ఏర్పాటు చేయండి.. గూగుల్ను కోరిన మంత్రి లోకేష్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబబివతీ ఒనీసివబష్ట్ర) కోరారు. గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్తో మంత్రి లోకేష్ ఇవాళ(బుధవారం) సింగపూర్లో భేటీ అయ్యారు. ఈ సదర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 11వ తేదీన ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఎంఓయూ చేసుకుందని గుర్తుచేశారు. ఏపీలోని యువతను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి గూగుల్తో మరో ఎంఓయూ చేసుకుందని చెప్పుకొచ్చారు మంత్రి నారా లోకేష్. విశాఖపట్నంలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తిచేశామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్లను రూపొందిస్తున్నందున వైజాగ్లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. గూగుల్ క్లౌడ్ ప్రపంచంలోనే అతిపెద్ద డాటా సర్వర్ వినియోగదారుల్లో ప్రధానమైందని ఉద్ఘాటించారు మంత్రి నారా లోకేష్.చైనా/తైవాన్కు దూరంగా ఏపీలో తయారీని ప్రారంభించడానికి గూగుల్ ఏపీ ద్వారా సర్వర్ సప్లయ్ చైన్కు కనెక్ట్ చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి నారా లోకేష్ సూచించారు. గూగుల్ క్లౌడ్ లేదా సర్వర్ సరఫరాదారు దాని మరమ్మతు, నిర్వహణ సేవలకు గ్లోబల్ హబ్గా ఏపీని ఉపయోగించుకోవచ్చని ఆకాక్షించారు. బలమైన ఎయిర్ కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉండటంతో సంబంధిత కార్యకలాపాలకు ఏపీ అనుకూలంగా ఉంటుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.




## పహల్గామ్ ఉగ్రవాదుల హతం.. ఆ రాత్రి అమిత్ షా ఏం చేశారంటే..

పహల్గామ్, బైసరన్ లోయలో అమాయకులైన పర్యాటకులను కాల్చి చంపిన టెర్రరిస్టులు కుక్క చావు చచ్చారు. హిర్వాన్–లిద్వాన్ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో భద్రతా బలగాలు వారిని కాల్చి చంపాయి. ఆపరేషన్ మహదేవ్ సూపర్ సక్సెస్ అయింది. ఉగ్రవాదులు ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హా చచ్చిపోయారు. అయితే, పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ ముగ్గురు ఉగ్రవాదుల ఎన్కౌంటర్ గురించి పార్లమెంట్లో అధికారిక ప్రకటన ఇవ్వడానికి ముందు చాలా పెద్ద తతంగమే జరిగింది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకార ం.. ఉగ్రవాదుల్ని చంపిన తర్వాత ఆ సమాచారం హోం శాఖ మంత్రి అమిత్ షాకు వెళ్లింది. దీని గురించి పార్లమెంట్లో అనౌన్స్మెంట్ చేయడానికి ముందు .. చనిపోయింది ఆ ముగ్గురేనా కాదా? అని ఆయన ధ్రువీకరించుకోవాలనుకున్నారు. ఆ రాత్రి సైనిక అధికారులు, సైంటిస్టులతో టచ్లో ఉన్నారు. ఎప్పటి కప్పుడు అప్డేట్లు తెలుసుకుంటూ ఉన్నారు. ఉగ్రవాదుల్ని చంపిన తర్వాత స్వాధీనం చేసుకున్న వారి గన్నులను, బుల్లెట్ కేసులను అధికారులు పరీక్షల కోసం చండీగఢ్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీకి తరలించారు.



## గృహ నిర్మాణ రంగంలో పురోగతి సాధించాలి

**రేపటి రోజున ఆయా నియోజకవర్గాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం**
**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు(విజయసారథి):గృహ నిర్మాణ రంగంలో పురోగతి సాధించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, పూతలపట్టు, జీడి నెల్లూరు, చిత్తూరు అర్బన్, నియోజకవర్గాల ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రణాళికలో పేర్కొన్న లక్ష్యాలను సాధించడంలో అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో హౌసింగ్ డిఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గృహ నిర్మాణ అధికారులు క్రమం తప్పకుండా స్థల సందర్శనలు నిర్వహించి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అదనపు ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. జిల్లా అంతటా మొత్తం 73,098 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది, వీటిలో 52 880 ఇల్లు పూర్తి చేయడం జరిగింది, 20,218 22,756 ఇళ్లు నిర్మాణం పనులు పూర్తి కావలసి ఉన్నది, మిగిలిన ఇళ్లు త్వరితగతిన పూర్తి కావలసి ఉన్నది సంబంధిత అధికారులు లబ్ధిదారులతో చర్చించి వారి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు నిర్మాణం జరుగుతున్న నివాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఇతరవిభాగాలలోనివారిసహచరులతో కలిసి పనిచేయాలని కలెక్టర్ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. రేపటి రోజున కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, హౌసింగ్ అధికారులతో, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అప్పటివరకూ పాక్కు సింధూ జలాలు ఇవ్వం..

**తేల్చిచెప్పిన జైశంకర్**



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందం పై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు.'నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం' అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం సింధూ జలాల ఒప్పంద ంపై సంతకాలు చేశారని తపు ్పపట్టారు.మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటి ంచుకో వడాన్ని మంత్రి గుర్తు చేశారు.ఆపరేషన్ సింధూర్ జరుగుతుండగా పాకిస్థాన్తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించడం వెనుక థర్డ్ పార్టీ ప్రమేయం ఏదీ లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ను నిలపేయడం వెనుక ఎలాంటి వాణిజ్య కారణాలు కూడా లేవన్నారు. ఏప్రిల్ 22 – జూన్ 16 మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని పేర్కొన్నారు.

# సంపాదకీయం

గురువారం 31-07-2025

## ధర్మస్థలలో ధర్మం లేదా

ధర్మస్థల. ఇదొక కర్ణాటక తిరుమల. కొండల్లో వెలసిన ఈ మంజునాథ స్వామి ఆలయానికి విశేషమైన చరిత్ర. అలాంటి చారిత్రక ఆధ్యాత్మిక కేంద్రంలో వరుస హత్యలు. అందునా మహిళలు, యువతులు, మైనర్ బాలికలున్నారా? ఒక సఫాయి కార్మికుడు చెబుతున్న సాక్ష్యం ద్వారా అసలేం జరుగుతోంది? ఈ మొత్తం ఉదంతం ద్వారా వెలుగులోకి వస్తోన్న కఠిన వాస్తవాలేంటి?1995- 2014 మధ్య కాలంలో.. తాను తన చేతుల మీదుగా కొన్ని వందలాది శవాలను నేత్రావతీ పరిసర ప్రాంతాల్లో ఖననం చేశానని అంటాడు. ఈ పక్కనే ఉన్న అడవుల్లో కొన్ని మృతదేహాలను దహనం కూడా చేశాననీ చెప్పుకొచ్చాడు. మరి కొన్ని మృతదేహాలను తాను నదిలో పాడేశానని అనడం విన్న పోలీసులకు మొదట అర్ధం కాలేదు. బెళ్తంగడి న్యాయస్థానంలో కూడా వాంగ్మూలం ఇచ్చాడు. దీంతో ఒక్కసారిగా ఈ వార్త రాష్ట్ర వ్యాప్త సంచలనంగా మారింది. సీఎంని కలిసిన సుప్రీం రిటైర్డ్ జడ్జ్. ఇతడిచ్చిన వాంగ్మూలంతో ఒక యూట్యూబర్ వీడియో రూపొందించడంతో.. అది అర మిలియన్ వ్యూస్ పోయింది. దీనిపైనా కేసు బుక్ అయ్యింది. ఆ సరికే అది జనబాహుళ్యంలోకి విస్తృతంగా వెళ్లడంతో.. ఈ కేసు, దాని వివరాలు తీవ్ర ప్రకంపనలు నమోదు చేయడం మొదలైంది. అదెలాగంటే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి గోపాల గౌడ సీఎం సిద్ధరామయ్యను కలసి.. ఈ కేసు దర్యాప్తు ముమ్మరం చేయాలని కోరారు. ఇందులో మహిళలు, యువతులు, మైనర్ బాలికలు సైతం ఉండటం గుర్తించిన కర్ణాటక మహిళా కమిషన్ సైతం ప్రభుత్వాన్ని దర్యాప్తు పై ఒత్తిడి చేసింది. ఆలయ ధర్మకర్తలు జైన్లు, శివుడికి వైష్ణవ పూజలు జరిగే ధర్మస్తల. ఈ మాజీ సఫాయి కార్మికుడు చెప్పినదంతా ఎలా నమ్మాలి? కొన్నేళ్ల తరబడి ఎంతో నిష్టాగరిష్టతలతో తులతూగుతున్న ఆలయ ప్రాంతానికి ఇంతటి అప్రదిష్ట మూటగట్టడమా? దానికి తోడు ఈ ఆలయ ప్రాంతం పేరే దర్మస్థల. ఇక్కడ ధర్మ దేవత ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపిస్తుందని అంటారు. ఇదొక ఆధ్యాత్మిక త్రివేణీ సంగమం. ఆంధ్రకు వెంకటేశ్వరస్వామి వారు ఎలాగో కర్ణాటకలో మంజునాథ స్వామి వారు అలాగ. ఇక్కడ వంశపారంపర్య ధర్మకర్తగా ఎంపీ వీరేంద్ర హెగ్డే ఉన్నారు. ఈయన ఇక్కడ దాదాపు ఒక సమాంతర న్యాయ వ్యవస్థను నడుపుతారు. ఈ ఆలయం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు విశేషంగా అందుతాయి. కుటుంబ- వ్యాపార- ఇతర సమస్యలేవైనా వస్తే ఈ ప్రాంతానికే తలపెద్దగా భావించే హెగ్డే దగ్గరకొచ్చి తమ సమస్యలు పరిష్కరించుకుంటారు. ఎన్నో జంటలకు ఎంపీ వీరేంద్ర హెగ్డే ఇచ్చే తాళిబొట్టుతో పెళ్లిళ్లు జరుగుతుంటాయి. ఇక్కడ ధర్మం నాలుగు పాదాలా నడుస్తుందనడానికి ఎన్నెన్నో ఉదాహరణలు. అలాంటి ధర్మస్థల లో వందలాది హత్యలు జరిగాయని తెలియడంతో ప్రపంచమంతా షాకైంది. కంప్లయింట్ చేసిన తల్లిని బెదిరించి పంపిన పోలీసులు. ఇంతకీ ఇతడు చెప్పేదేంటని చూస్తే తన చేజేతులా.. ఎన్నో శవాలకు ఖననం, దహనం నిర్వహించానని అంటాడాయన. అంతే కాదు తనకు ఇష్టం లేకపోయినా ఎందరో మహిళలు, యువతులు, మైనర్ల మృతదేహాలను ఖననం చేశానని చెప్పుకొచ్చారు. 2010లో తానిలాగే ఒక స్కూల్ డ్రెస్ వేసుకున్న మైనర్ బాలిక మృతదేహాన్ని ఖననం చేశానని అంటాడీ మాజీ పారిశుధ్య కార్మికుడు. అంతే కాదు 2003లో అనన్య భట్ అనే ఒక ఎంబీబీఎస్ స్టూడెంట్ తన స్నేహితులతో కలసి ధర్మస్తలకు వచ్చి.. ఆపై కనిపించకుండా పోయింది. ఆ సమయంలో మృతురాలి తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు ఆమెను బెదిరించి పంపారని అంటారు. ఇక 2012లో సౌజన్య అనే మరో యువతి హత్యాచారం కేసు పై కూడా కొంత కాలంగా వివాదం చెలరేగుతోంది. తనకు ప్రాణ హాని ఉందంటోన్న మాజీ పారిశుధ్య కార్మికుడు. ఇంతకీ ఈ సఫాయి కార్మికుడు ఇక్కడి నుంచి ఎందుకెళ్లాడు? ఆ వివరాలేంటని చూస్తే.. 2014లో తన కుటుంబానికి చెందిన మైనర్ బాలికను సైతం ఇలాగే లైంగికంగా వేధించారు. దీంతో తనకు విరక్తి వచ్చి ఇక్కడి నుంచి వెళ్లిపోయానని అంటాడాయన. తనలోని పాపభీతి ఇన్నాళ్లకు నిజం బయటకొచ్చేలా చేసిందని.. తాను గత కొంత కాలంగా అపరాధభావంతో కుమిలిపోతున్నట్టు చెప్పుకొచ్చారీ మాజీ పారిశుధ్య కార్మికుడు. తానీ పని చేస్తున్నప్పటి నుంచి తప్పుగానే భావించాననీ.. అయితే బలవంతానా తన చేత ఈ దుర్మార్గపు పని చేయించారనీ.. లేదంటే చంపేస్తామంటూ బెదిరించేవారని చెబుతాడీ మాజీ సఫాయి కార్మికుడు. తనకు ప్రాణహాని ఉందని కూడా చెబుతాడితను.. ఇక్కడి వంశపారంపర్య పాలనా పరంపర అలాంటిది. అందుకే ఈ ఆలయ ధర్మకర్త వీరేంద్ర హెగ్డేకి రాజ్యసభ్యత్వం ఇచ్చి గౌరవించింది కేంద్ర ప్రభుత్వం. ఆయన ఇది వరకే పద్మ పురస్కారాలతో పాటు ఇంకా ఎన్నో విశేష పురస్కారాలు అందుకున్నారు. ధర్మస్తల అంటే ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో అంతటి అశేష సామాజిక ప్రాధాన్యత ఉంది. కార్యమేదైనా హెగ్గే అనుమతి తీస్కునే స్థానికులు. వీరేంద్ర హెగ్డే వీరికొక ధర్మాధికారి మాత్రమే కాదు. అంతకన్నా మించి. ఆయనకు పరోపకారి అన్నదొక బిరుదు. ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టల పతాక.. హెగ్డే కుటుంబం. ఈ ఆలయ చరిత్రతో ఈ జైన కుటుంబ చరిత్ర అంతగా మమేమకమై కనిపిస్తుంది. వీరేంద్ర హెగ్డే కుటుంబం తరతరాలుగా ఇక్కడి స్థానికుల నుంచి నీరాజనాలు అందుకుంటోంది. ఈ ప్రాంత వాసుల ఇంట్లో ఏ శుభకార్యం జరగా లన్నా ఆ మంజునాథుడే తమకు ఆనతిచ్చినట్టుగా హెగ్డే దగ్గరకు వచ్చి అనుమతి తీసుకుని వెళ్తారు. అంతగా ఇక్కడి ఆచార వ్యవహారాలు నడుస్తాయి. తీర్చుకోడానికి ఇక్కడికే వస్తుంటారు. గతంలో గ్రామ పెద్దలు, ఊరి పెద్దల పంచాయితీలు- తీర్పులు ఎలా సాగేవో.. ఇప్పటికీ ఇక్కడ అలాగే కొనసా గుతుం టాయి.

# ఆగస్టు 2 వ తేదీన అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ నిధులు జమ

కర్నూలు(విజయసారథి):ఆగస్టు 2 వ తేదీన అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ నిధులు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో అర్హులైన రైతులందరికీ నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం నిధులు జమ చేసే అంశం పై వ్యవసాయ శాఖ అధికారులతో, తహసీల్దార్ లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 2 లక్షల 75 వేల 749 మంది రైతులకు గాను 2 వేల 107 మంది రైతులకు ఈ-కెవైసి పెండింగ్ ఉందని, వీరికి వెంటనే ఈ-కెవైసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కౌతాళం 258, హాలహర్వి 195, చిప్పగిరి 182, పత్తికొండ 180, ఆలూరు 172 పెండింగ్ లో ఉన్నాయని, ఎందుకు పెండింగ్ ఉందని కలెక్టర్ సంబంధిత వ్యవసాయ అధికారులను ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు స్పందిస్తూ అందులో కొంత మంది ఇతర నగరాల్లో, పట్టణాల్లో ఉన్నారని, కొంత మంది మరణించిన వారు ఉన్నారని వివరించారు. గైడ్లైన్స్ ప్రకారం చర్యలు తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు 8 వేల 755 మంది ఉన్నారని, ఇందులో ఆదోని, దేవనకొండ, కృష్ణగిరి, కౌతాళం మండలాల్లో ఎన్పిసిఐ మ్యాప్ కానివి చాలా ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే మ్యాపింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించి వీటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని రైతుల అకౌంట్లను ఆధార్ మ్యాపింగ్ చేసే విధంగా బ్యాంకు అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. రైతులకు విజ్ఞప్తి.ఈ కేవైసీ, ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ఈ-కెవైసి, మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. మీ సేవా కేంద్రాలు లేదా సెక్రటేరియట్లకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.అలాగే ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని వారు బ్యాంకుకు వెళ్లి వాళ్ళ అకౌంట్ తో ఆధార్ మ్యాపింగ్ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్డీఎం రామచంద్ర రావు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో అర్హులైన రైతులందరికీ చేసేందుకు నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలి**

**పెండింగ్ లో ఉన్న ఈ-కెవైసి రేపు సాయంత్రం లోపు పూర్తి చేయాలి**

**ఈ-కెవైసి, ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి**

**:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




# జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం

**జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి వెల్లడి**




కర్నూలు(విజయసారథి):రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్రంలో ఈ నెల 2వ తేదీన ప్రారంభమైన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమము కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందనీ, జిల్లాలో ఈ కార్యక్రమం నాయకులందరు తమ తమ పరిధిలో కార్యక్రమాలకు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వివరించారు. బుధవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, కె.వి. సుబ్బారెడ్డి, కె.యి. జగదీష్, ముంతాజ్ తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. కర్నూలు జిల్లాలో పార్టీ వివిధ స్థాయిల నాయకులు ప్రజలను ఇంటింటికి వెళ్లి కలుసుకొని గడిచిన సంవత్సర కాలంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏమేరకు ప్రజలకు అందాయో తెలుసుకోవడం, అలాగే వారు ఎదుర్కొనుచున్న సమస్యలను తెలుసుకోవడం ఎప్పటికప్పుడు వాటిని ఆన్లైన్లో పొందుపర్చడం జరిగిందనీ వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వం హయాంలో జగన్మోహన్రెడ్డి కొనసాగించిన అరాచక పాలనకొనసాగించడమేకాక, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారు. అలాంటి పరిస్థితుల నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెల్తున్నారనీ, ఈ సంవత్సర కాలంలో వారిచ్చిన వాగ్దానాలలో సామాజిక పెన్షన్ల పెంపు, అన్యాక్రాంతమైన భూములను కాపాడేందుకు జి.ఓ. నెం.1 రద్దు, అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభం, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డి.యస్.సి. ద్వారా టీచర్ పోస్టుల భర్తీ, ఉచిత ఇసుక విధానం అమలు, తల్లికి వందనం క్రింద చదువుకునే ప్రతి విద్యార్ధి తల్లి కతాలో 13 వేల రూ.?లు బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం, వంటి హామీలు నెరవేర్చడం జరిందనీ, ఇవికాక ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత కింద ఆర్థిక చేయూత వంటి వాటిని కూడా అమలులోకి తీసుకొని రానున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాభివృద్ధికై చేపట్టినటువంటి గుండ్రేవుల, వేదవతి, ఆర్.డి.యస్, ప్రాజెక్టులకు గతంలో టెండర్లను పిలువడం జరిగిందనీ, ప్రస్తుతం వాటి నిర్మాణం పనులకోసం ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, అలాగే హంద్రీనీవా విస్తరణ పనులకోసం రూ.3800 కోట్లతో అదునీకరణ పనులు చేపట్టడం జరిగిందనీ గుర్తుచేశారు. అలాగే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్గా మార్చారనీ, దేశ రక్షణకు సంభందించి డి.ఆర్.డి.ఓ ద్వారా డ్రోన్ల ప్రయోగం కూడా ఇక్కడి నుండే జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా గత 2014-2019లో పేదలకోసం నిర్మించబడినటువంటి 10 వేల టిడ్కో గృహాలను త్వరలోనే లబ్ధిదారులకు అందజేడం జరుగుతుందనీ తెలిపారు. జగన్ హయాంలో దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ జరిగిందనీ, దీనినుండి తప్పించుకునేందుకు జగన్ గవర్నర్ ని కలిశారనీ, తన పేరును బయటపెట్టవద్దనీ అరెస్టు అయిన మిథున్ రెడ్డిని ప్రాదేయపడుతున్నారనీ లిక్కర్స్కామ్ బిగ్బాస్ జగనేననీ అన్నారు.బాబాయ్ హత్యకేసులో ఉన్న వారిని రక్షిస్తూ, తల్లినీ, చెల్లినీ, వెల్లగొట్టిన జగన్ తన హయాంలో చేసిన అక్రమాల కారణంగా అరెస్టు అయిన వారిని పరమార్శించేందుకు మాత్రం జైలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారనీ వివరించారు. జగన్ హయాంలో ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడమేకాక 95 ప్రజాసంక్షేమ పథకాలను రద్దు చేశారనీ, యస్.సి.బి.సి. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి కార్పోరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనుడు జగననీ పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు నంది మధు, పి.రవికుమార్, సత్రం రామక్రిష్ణుడు, డి. జేమ్స్, పుల్లయ్య చౌదరి, రామచంద్రనాయుడు, రాజశేఖర్, బేత క్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, యస్. షేక్షావలి, మొదలగు వారు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి



చిత్తూరు(విజయసారథి):తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్ఓ కే.మోహన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007, ట్రాన్స్ జెండర్ హక్కుల చట్టం 2019 అమలపై ఒక్క రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ సుజాత, డీఎస్పీ సాయినాథ్, డిప్యూటీ కలెక్టర్ అనుపమ, డీఈవో వరలక్ష్మి, మహిళా విశ్వవిద్యాలం అసోసియేట్ ప్రొఫెస్సార్ ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య సఖ్యత లేని కారణంగా వారి మధ్య వివాదాలు తలెత్తుతున్నాయన్నారు. శ్రీమంతుల కుటుంబాలో కూడా ఇటువంటి పరిస్థితి చూస్తున్నామన్నారు. తల్లితండ్రుల, వృద్ధుల సంరక్షణలో ఆయా కుటుంబ సభ్యుల బాధ్యత వహించాల్సి ఉందని, తల్లిదండ్రులతో సహా ఎవరైనా సీనియర్ సిటిజన్ తన స్వంత సంపాదన నుంచి లేదా అతని స్వంత ఆస్తి నుంచి తనను తాను కాపాడుకోలేక పోయినప్పుడు ప్రాథమికంగా ఆర్ డి ఓ అధ్యక్షతన ఉన్న ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయవచ్చునని, ఆర్ డి ఓ ద్వారా నోటీసులు అందించి విచారణ చేసి సమస్యను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందని, సామరస్యంగా పరిష్కారం కాని సమస్యలకు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వయోవృద్ధులను, తల్లిదండ్రులను, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కుమారుల పైన, కుమార్తెల పైన చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్, తల్లిందడ్రుల ఆహారం, వైద్యం, వసతి, తదితర ప్రాథమిక అవసరాలను నెరవెర్చలేని వారి వారసులకు తల్లిందడ్రులు సీనిరయర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం చట్టం 2007 ప్రకారం మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.5 వేల జరిమానా విధిస్తారన్నారు. ఇలాంటి సందర్భాల్లో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, యూ/ఎస్ 173 సిర్పిసి పై నివేదికను కోర్టుకు దాఖలు చేస్తారు. తల్లితండ్రులను దైవంతో సమానంగా చూడాల్సిన బాధ్యత కుమారులు, కుమార్తెల పై ఉన్నదని తెలిపారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ఈ చట్టం పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సీనియర్ లాయర్ సుజాత మాట్లాడుతూ తల్లిందడ్రులు సీనిరయర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం కొరకు రాజ్యాంగం లో ఆర్టికల్ 41 ద్వారా చట్టాలు చేసుకునే అవకశం ఉందని పేర్కొన్నారు. సీనియర్ సిటిజనులు మరియు తల్లిదండ్రుల సంక్షేమం వారి వారసుల బాధ్యత చేస్తూ భారతదేశంలో చట్టపరంగా సమర్ధవంతమైన నిబంధనలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా వృద్ధుల జీవితం మరియు వారి ఆస్తి రక్షణ కోసం సరళమైన వేగవంతమైన యంత్రాంగాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు వారి వారసుల నుండి గౌరవ ప్రదంగా ఆహారం, దుస్తులు, వసతి మరియు వైద్య చికిత్స పొందడానికి అవసరమైన చట్ట సవరణలు చేయడం జరిగిందని తెలిపారు. వృద్ధులు లేక తల్లిదండ్రులు వారు పొందాల్సిన హక్కులకు భంగం వాటినట్లయితే సబ్ డివిజనల్ పరిధిలో సివిల్ కోర్టుతో సమానమైన అధికారాలు గల ఆర్ డి ఓ పరిధిలో ట్రిబ్యునల్ లో దరఖాస్తు దాఖలు చేయవచ్చని, స్వయంగా దరఖాస్తు చేయలేని పరిస్థితిలో ఉన్నట్లయితే రిజిస్టర్డ్ సంస్థల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి నెల సీనియర్ సిటిజన్ల అవసరాల కోసం వారి వారసులు రూ.10 వేలు గరిష్టంగా అందించాలని ఆదేశించిందని తదుపరి కాలక్రమమైన చట్ట సవరణ ద్వారా ఈ గరిష్ట పరిమితిని తొలగించి ఆదాయ పరిమితులను అనుసరించి నిర్ణయించాలని సూచించింది అని తెలిపారు. వారసులు వారి తల్లిదండ్రుల నుండి ఆస్తులు పొందిన తరుణంలో వారి తల్లిదండ్రులకు అవసరమైన కనీస వసతులు, సంక్షేమం చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని, నిర్లక్ష్యం వహిస్తే చట్టం ముందు బాధ్యులవుతారని తెలిపారు. నిరుపేద సీనియర్ సిటిజనులకు వసతి ఆహారం వైద్య సంరక్షణ వినోద సౌకర్యాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి జిల్లాలో కనీసం ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించాలని చట్టం పేర్కొంటుందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఎయిడెడ్ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రత్యేక పడకలు, క్యూలు మరియు సౌకర్యాలు ఏర్పాటుచేసి సరైన వైద్య సహాయాన్ని అందించాలని తెలిపారు.మహిళా విశ్వవిద్యాలం అసోసియేట్ ప్రొఫెస్సార్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ హక్కుల చట్టం 2019 ద్వారా ట్రాన్స్ జెండర్ లకు హక్కులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని అమలు చేయడంలో జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ట్రాన్స్ జెండర్ లను సమాజిక లింగ వివక్షత నుండి కాపాడాల్సిన భాద్యత ఉందన్నారు.

**ఆర్డిఓ అధ్యక్షతన ట్రిబ్యునల్..:**

**డిఆర్ఓ కే మోహన్ కుమార్**

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి ధ్యేయం

**గుడిపాలనందు కమ్యూనిటీ నిర్వహణ శిక్షణ కేంద్రం ప్రారంభం**

**చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్**

**ప్రతి ఇంట్లో కనీసం ఒక మహిళ వ్యాపారవేత్తగా నెలకొనాలి**

**డిఆర్ డిఎ పిడి శ్రీదేవి**

చిత్తూరు(విజయసారథి):మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే గౌర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి ధ్యేయమని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ వ్యాఖ్యానించారు.బుధవారం గుడిపాల మండలం గుడిపాల సిఎల్ఎఫ్ నందు కమ్యూనిటీ నిర్వహణ కేంద్రంను చిత్తూరు శాసనసభ్యులు నగర మేయర్ అముద, డి ఆర్ డిఎ పిడి శ్రీ దేవిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్తూరు శాసనసభ్యులు మాట్లాడుతూ... గుడిపాల నందు కమ్యూనిటీ నిర్వహణ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగిందని, ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళలకు రాష్ట్ర స్థాయి నుండి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.చిత్తూరు పట్టణం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరవుతున్నాయని, తద్వారా పట్టణాన్ని ప్రత్యేక సుందరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.డిఆర్డిఏ పిడి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కనీసం ఒక మహిళ వ్యాపారవేత్తగా నెలకొనాలని, అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధిని సాధించడమే ఈ శిక్షణ కేంద్రం నిర్వహణ లక్ష్యమని, గ్రామీణ మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కమ్యూనిటీ నిర్వహణ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

# గులాబీకి దూరమౌతున్న కేసీఆర్ సహచరులు

హైదరాబాద్, జూలై 30, తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి.. టీఆర్ఎస్ వ్యవస్థాపక నాయకుడు ? తెలంగాణ ఉద్యమ కాలం నుంచి కేసీఆర్‌కు కుడి భుజంగా వ్యవహరించిన అత్యంత సన్నిహితుడు. కేటీఆర్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వక ముందు నుంచే ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి రాజకీయాల్లో ఫోకస్ అయిన సీనియర్.. అలాంటి నాయకునిపైనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కక్షగట్టారట. రాజకీయాల నుండి పక్కకు తప్పించే ప్రయత్నం చేస్తున్నారట. దీంతో ఆ నియోజకవర్గంలోని రాజకీయాలు?.కేసీఆర్ వర్సెస్ కేటీఆర్ అనేలా మారాయన్న టాక్ హాట్ టాపిక్‌గా మారిందిప్పుడు.. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు మధుసూదనాచారి. తొలి తెలంగాణ సభాపతి, ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అంటే తెలుగు రాజకీయాల్లో తెలియని వారు ఉండరు. ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి నుండి గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన బీసీ నాయకుడు. టీడీపీ ఆవిర్భావ సమయంలో రాజకీయ జీవితం ప్రారంభించి ? టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి కేసీఆర్ కు వెన్నంటి ఉన్న నేత. భూపాల పల్లి నియోజకవర్గంలో మంచి పట్టున్న నాయకుడు. 2014 ఎన్నికల్లో భూపాల పల్లి ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్‌గా పనిచేశారు. 2018లో ఆయనకు టికెట్ ఇవ్వని బీఆర్ఎస్ అధినేత తర్వాత ఆయన్ని ఎమ్మెల్సీని చేశారు. చారిని కాదని గండ్ర వెంకటరమణకు టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు భూపాలపల్లి టికెట్ ఆశించగా?. కాంగ్రెస్ నుండి వలస వచ్చిన సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ ఇచ్చారు. విద్యార్థుల్లో మంచి పలుకుబడి ఉండి, కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన బీసీ నేత మధుసూదనాచారిని ఎప్పటి నుండో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యతిరేకిస్తూ వస్తున్నారని చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ మధుసూదనాచారికి కాకుండా గంటల వెంకటరమణ రెడ్డికి వచ్చేలా చేశారని చారి అనుచరులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రెండు వర్గాలుగా చేరిపోయిన గులాబీ శ్రేణులు బహిరంగంగా ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఇక చారి వర్గం సపోర్ట్ చేయకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో గండ్ర వెంకటరమణారెడ్డి చిత్తుగా ఓడిపోయారు. చారికి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించాలని కోరుతున్న కేడర్. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుండి ఎమ్మెల్సీ మధుసూదనా చారి, ఆయన కుమారుడు సిరికొండ ప్రశాంత్ భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటిస్తూ వచ్చే ఎన్నికల నాటికి తమ బలం పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అవినీతి ఆరోపణలు ఉండడం, పార్టీ శ్రేణులను పట్టించుకోకపోవడంతో.. పార్టీ క్యాడర్ మధుసూదనా చారికి తిరిగి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించాలని కోరుకుంటోందంట. క్యాడర్ అభీష్టం మేరకు నియోజకవర్గంలో తరచూ పర్యటనలు చేస్తూ, ప్రత్యేక కార్యాలయాన్ని మధుసూదనాచారి ప్రారంభించుకున్నారు. నియోజకవర్గంలో బీసీ ప్రభావం ఎక్కువ ఉండడం, మధుసూదనా చారి సైతం బీసీ కావడంతో ద్వితీయ శ్రేణి నాయకుల నుండి చారికి మంచి సపోర్ట్ లభిస్తోందంటున్నారు. భూపాలపల్లి గండ్రదే అని ప్రకటించిన కేటీఆర్. అయితే ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గంలో తన ప్రభావం పూర్తిగా తగ్గిపోతుందని గ్రహించి తిరిగి కుట్రలకు తెరలేపారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. స్థానిక సంస్థలు ముంచుకొస్తున్న వేళ చారి ప్రభావంతో పార్టీ పూర్తిగా? తన చేయి దాటి పోతుంది అని గ్రహించి నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటన చేయించినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. కేటీఆర్ భూపాలపల్లి పర్యటన సందర్భంగా తనని సెగ్మెంట్లో భవిష్యత్తు నాయకుడిగా ప్రకటించాలని గండ్ర ప్రాధేయపడ్డారంట. అందుకే భూపాలపల్లి జిల్లాలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి నియోజకవర్గం గండ్ర వెంకటరమణ రెడ్డి దే అంటూ కేటీఆర్ ప్రకటన చేశారంట. స్థానిక సంస్థల ఎన్నికల్లో చారి వర్గానికి చెక్ పెట్టే ప్రయత్నాలు. అంతేకాకుండా, మధుసూదనాచారి సేవలు రాష్ట్రస్థాయిలో అవసరం ఉన్నాయంటూ, భూపాలపల్లి నియోజకవర్గంలో మధుసూదనాచారి అవసరం లేదని కేటీఆర్ వ్యూహాత్మకంగా వ్యాఖ్యానించారంట. అయితే ఈ వ్యాఖ్యలపై చారి అనుచరులు భగ్గుమంటున్నారట. అసెంబ్లీ ఎన్నికల ముందు మధుసూదనాచారి కి కాకుండా, అక్రమార్కుడైన గండ్రకు టికెట్ ఇచ్చి, పార్టీ ఓటమికి కేటీఆర్ కారకుడయ్యారని మండిపడుతున్నారట. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల ముందు మధుసూదనా చారిని పక్కకు పెట్టాలని ప్రయత్నం చేస్తే సహించబోమని చారి వద్ద వాపోతున్నారట. త్వరలోనే భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటన చేయాలంటూ చారి అనుచరులు ఆయనపై వత్తిడి తెస్తున్నారంట. కేటీఆర్ తీరు కేసీఆర్‌ను వ్యతిరేకించే విధంగా ఉందని చర్చ. మాజీ ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ మధుసూదనా చారి వర్గాలుగా విడిపోయిన బీఆర్ఎస్ శ్రేణులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారట. మరోవైపు కేటీఆర్ తీరు కేసీఆర్ ను వ్యతిరేకించే విధంగా ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు చారికి రావాల్సిన టికెట్‌ను అడ్డుకుని ఓటమి కారకుడైన కేటీఆర్ మరోసారి అదే తప్పు చేస్తున్నారని చారి అనుచరులు వాపోతున్నారట. మరోవైపు రాజకీయ పండితులు మాత్రం కేసిఆర్ సన్నిహితులను కేటీఆర్ రాజకీయాలను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. కేసీఆర్ సన్నిహితులు రాజకీయంగా పాతుకుపోతే భవిష్యత్తులో తన సోదరి, ఎమ్మెల్సీ కవితకు సపోర్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే ముందస్తు వ్యూహంతోనే కేటీఆర్ వ్యవహరిస్తున్నారని పొలిటికల్ సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది. కేటీఆర్‌తో తేల్చుకోవడానికి సిద్ధమవుతున్న మధుసూదనాచారి. మొత్తానికి భూపాలపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మధుసూదనా చారి ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. తానో.. కేటిఆరో తేల్చుకునేందుకు త్వరలోనే భూపాలపల్లి నియోజకవర్గంలో సభలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారట. తన వెంట కేసీఆర్ ఉండగా.. కేటీఆర్ కుప్పిగంతులు పనిచేయవని.. త్వరలోనే భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని చెప్పినట్లు చారి అనుచరులు స్పష్టం చేస్తున్నారు. మొత్తానికి భూపాలపల్లిలో కేసీఆర్ వర్గం వర్సెస్ కేటీఆర్ వర్గం అన్నట్లు తయారైన బీఆర్ఎస్ రాజకీయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది

# రిజర్వేషన్లపై తేలని పంచాయితీ...

అదిలాబాద్, జూలై 30, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అని రీతిగా వ్యవహరిస్తుండటంతో నిర్మల్ జిల్లాలో రాజకీయ పార్టీలు ఎన్నికలు ఉంటాయా ఉండ యా అనే సందేహం కలుగుతుంది. ఒకవైపు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని హై కోర్టు ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై పట్టుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఇంకా ఒక స్పష్టత రాకపోవడంతో ఆశావాదులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికీ నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థలైన గ్రామ సర్పంచులతో పాటు ఎంపీటీసీ జెడ్పీటీసీ జిల్లా పరిషత్తుల మున్సిపాలిటీల కాలం ముగిసి ఏడాది కాలం పూర్తికాయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక ప్రభుత్వ నిధులు రాక పల్లెలు మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చి దాదాపు 21 నెలలు గడుస్తున్న ఎన్నికల నిర్వహణపై దృష్టి పెట్టిన కొన్ని కారణాలవల్ల అది వాయిదా పడుతూ ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇతర రాజకీయ పార్టీల నేతలు ఆశావాదులు నిరాశ నిస్పరులకు గురవుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికా రులకు రావడంతో తమకు పదవులు దక్కుతాయని ఆశపడ్డ కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎన్నిక లు జరగకపోవడంతో ఎన్నికల కోసం వేచి చూడవలసిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఇప్పటికీ ఆదేశాలు ఇవ్వడంతో నిర్మల్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు 90% ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపా రు.జిల్లా పంచాయతీ జిల్లా పరిషత్ మున్సిప ల్ శాఖల ఆధ్వర్యంలో ఇప్పటికీ ఓటర్ల జాబితా వార్డుల విభజన ఎన్నికల సిబ్బందికి శిక్షణ పోలింగ్ సామాగ్రి పోలింగ్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు ఇలా అన్ని రకాల పక్రియను పూర్తి చేసి చేశారు ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఎప్పుడు షెడ్యూల్ ప్రకటించడం దాన్ని నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టారు. పోలీస్ శాఖ సమషాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల నిర్వహణకు పోలీసు సిబ్బంది కూడా సిద్ధంగా ఉంచారునిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల గ్రామపంచాయతీ ఎంపీటీసీ జడ్పీటీసీ జిల్లా పరిషత్ మున్సిపల్ ఎన్నికలను రెండు విడుదల నిర్వహించేందుకు అధికారులు ప్రతిపాద నలను సిద్ధం చేశారు. జిల్లాలో నిర్మల్ బైంసా డివిజన్లో ఉండగా మొత్తం 18 మండలాలు ఉన్నాయి. 400 గ్రామ పంచాయతీలు ఉండ గా మొదటి విడుదల నిర్మల్ డివిజన్లోని 198, రెండో విడత లో పైసా డివిజన్లోని 202 గ్రామపంచాయతీలో ఎన్నికలు నిర్వహించేలా చర్య లు చేపట్టారు హిందువుగాను 33 68 పోలింగ్ కేంద్రాలు 113 క్లస్టర్లు ఏర్పాటు చేశారు.జిల్లా లో మొత్తం 4, 46, 2019 ఓటర్లు ఉండగా ఎన్నికలకు ఓటర్ జాబితాను కూడా సిద్ధం చేశారు. అలాగే ఎంపీటీసీ ఎన్నికల విషయానికొస్తే మొత్తం 157 ఎంపీటీసీ స్థానాలు ఉండ గా నిర్మల్ డివిజన్లో 63 రెండో విడత కింద బైంసా డివిజన్లో 90 ఎంపిటిసి స్థానాలకు రెం డు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జెడ్పీటీసీల విషయానికి వస్తే మొత్తం 18 జెడ్పిటిసి లకు గాను మొదటి విడత కింద నిర్మల్ డివిజన్లోని 9 రెండవ విడత కింద భైంసా డివిజన్లోని 9 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వ హించే విధంగా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారునిర్మల్ జిల్లాలో ఒకవైపు ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికారులు మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌పై స్పష్టత రాకపోవడంతో ఆశావాదులు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వాస్తాయో లేదో అన్న బెంగ పట్టుకుంది. గత ఎన్నికల్లో ఖరారైన రిజర్వేషన్ల ప్రతిపాదికన ఎన్నికల నిర్వహిస్తారా లేక కొత్త రిజర్వేషన్లను అమలు చేస్తారా అన్న అంశంపై ప్రభుత్వం నిర్ణయం పై ఆధారపడి ఉంది.ప్రభుత్వం మాత్రం జనాభాలో దామాషా పద్ధతిలో అధిక జనాభా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇప్పటికి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా దాన్ని అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించడంతో అది ఎప్పటి వరకు సాధ్యమవుతుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అయితే ఇప్పటికి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లపై ఒత్తిడి తీసుకొస్తుంది. ఒకవేళ ప్రభుత్వం ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించే అవకాశం ఉండడంతో కొత్త రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరుగుతాయి అన్న ప్రచారం నిర్మల్ జిల్లాలో జోరుగా సాగుతుంది. జిల్లా వ్యాప్తంగా రాజకీయ పరిణామాలను గమనిస్తే మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా ఖానాపూర్లో అధికార పార్టీ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రాతినిథ్యం వైస్తుండగా నిర్మల్ ముథోల్ లో బిజెపి ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి రామారావు పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్నారు. దీనికి తోడు భారత రాష్ట్ర సమితి కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలపై ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో ఎండగట్టి తన ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తుండడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముక్కోణపు పోటీ ఉంటుందని మూడు పార్టీల మద్దతు ధరలు ఇప్పటినుండి తమ రాజకీయ కార్యచరణను అమలు చేస్తున్నారు

## యూరియా కొరత లేకుండా చూడాలి.

జయశంకర్ భూపాలపల్లి, రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కావాలని కొందరు దళారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.చిట్యాల మండలంలో యూరియా కొరత ఉంది, ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశారా లేదా కో అపరేటివ్ వ్యవస్థ వల్ల రైతులకు ఇబ్బంది రానీయొద్దని సహకార అధికారికి సూచించారు. చిట్యాల రైతులు మొగుల్లపల్లి వెళ్తున్నారు అందువల్ల వారికి సమస్యలు వస్తున్నాయని, చిట్యాలలో యూరియా విక్రయాలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు నష్టం చేసే వ్యక్తులను ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, మార్క్ ఫెడ్ అధికారి శ్యామ్, సహకార సంఘాల సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# జీతాల కోసం ఎదురుచూపులు

హైదరాబాద్, జూలై 30, చేసిన పనికి ఒకవైపు జీతం రాక.. మరోవైపు ఈ విద్యాసంవత్సరానికి కొంతమంది ఉద్యోగాలు రెన్యువల్ కాక గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టు కాళ్లరి గేలా తిరుగుతున్న సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో నాలుగు నెలలకు సం బంధించిన జీతాలు ఇంతవరకూ విడుదల కాలేదు.దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు పడుతున్నారు. అప్పుచేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. అధికారులకు తమ గోడు చెబుదామని హైదరాబాద్ రావాలన్నా దారి ఖర్చులకు డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. దాదాపు ఎనిమిది నెలలుగా జీతాల్లేక గెస్ట్ అధ్యాపకులు కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత విద్యాసంవత్సరంలో 1,654 మంది గెస్ట్ అధ్యాప కులు విధులు నిర్వర్తించేవారు. అయితే వీరికి 2024 విద్యాసంవత్సరంలో డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వేతనాలు నూతన విద్యాసంవత్స రం ప్రారంభమై ఆగస్టు నెల రావొస్తున్నా తమ బ్యాంకు ఖాతాల్లో జమకా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1,654 మంది గెస్ట్ అధ్యాపకులు పన్నెండేళ్ల నుంచి పనిచేస్తున్నారు. వీరికి పీరియడ్ విధానంలో వేతనం చెల్లిస్తున్నారు. పీరియడ్ కు రూ.390 చొప్పున ఏడాది మొత్తం 72 పీరియడ్లను బోధిస్తారు. నెలకు వీరికి వచ్చే వేతనం రూ.28,080 మాత్రమే. పైగా వీరికి పది నెలల వేతనం మాత్రమే చెల్లిస్తారు.ఇలా చాలీచాలని వేతనాలతో కాలేజీ ల్లో ప్రభుత్వ లెక్చరర్లతో సమానంగా విధు లు నిర్వర్తించడమే కాకుండా అకాడమిక్ పనులలోనూ కాలేజీలకు సహకరిస్తూ కాలేజీల అభివృద్ధికి పనిచేస్తున్నారు. వచ్చేవే అర కొర జీతాలు..పైగా వాటిని కూడా సమయానికి ఇవ్వకుంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లకు 12 నెలలకు గానూ నెలసరి వేతనం అమలు చేస్తూ.. నెలకు రూ.42వేల వేతనంతో పాటూ ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. ప్రభు త్వం ఏర్పాటై 18 నెలలవుతున్నా ఇంతవరకూ హామీ అమలుకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత విద్యాసంవత్సరం నాలుగు నెలల పెండింగ్ వేతనాల ఫైల్ ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని గెస్ట్ అధ్యాపక సం ఘాల నేతలు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్‌లోనే ఈ నాలుగు నెలలకు బడ్జెట్ కేటా యించాలని ఇంటర్ విద్యాశాఖ ఫైల్‌ను పం పించింది. కానీ ఇంతవరకూ బడ్జెట్‌ను విడుదల చేయలేదు. రెండు నెలలుగా ఆర్థిక శాఖ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉంది. దీనిపై అధికారులు, మంత్రులను కలిసినా ఫలితం లేకుం డా పోయిందని అధ్యాపకులు వాపోతున్నా రు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే గత సంవత్సరం 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను కంటిన్యూ చేశారు.

## వలస కూలీలు దిక్కు...

అదిలాబాద్, జూలై 30, బెజ్జంకి మండలంలో వరి నాట్లు ప్రారంభమైన వేళ కూలీల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గతంలో గ్రామాల మహిళలు వరి నాట్లలో చురుకుగా పాల్గొనగా, ఇప్పుడు ఆ దృశ్యం కనిపించడం లేదు. దీంతో గత రెండుమూడేళ్లుగా రైతులు వలస కూలీలపై ఆధారపడుతున్నారు. మహారాష్ట్ర, గడ్చిరోలి, చంద్రాపూర్, బీహార్, చత్తీస్గఢ్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి వలస కూలీలు వచ్చి వరి నాట్లు వేస్తున్నారు.గ్రామాల్లోని కొందరు రైతులు వీరికి పశువుల పాకలు, పాత ఇళ్ళలో వసతి కల్పిస్తున్నారు. ఒక్క ఎకరాకు రూ.5,000 నుంచి రూ.5,500 వరకు కూలీ గుత్తకు కుదుర్చుకొని రైతులకు నాట్లు వేస్తున్నారు. డిమాండ్ అధికంగా ఉన్న కొన్ని గ్రామాల్లో ఇది రూ.6,000 వరకు పెరిగింది.ఈ సారి వర్షాలు ఆలస్యంగా కురవడంతో నాట్లు ఆలస్యమయ్యాయి.కానీ గత కొన్ని రోజులుగా వర్షాలు రావడంతో రైతులు ఒక్కసారిగా పొలాలు సిద్ధం చేసుకోవడంతో వలస కూలీల డిమాండ్ భారీగా పెరిగింది. 18 మందితో ఉన్న గ్రూప్ రోజుకు సుమారు 5 ఎకరాల్లో వరి నాట్లు వేస్తోంది. ఇక స్థానిక మహిళా కూలీలు పత్తి చేనుల్లో కలుపు తీయడం వల్ల వరి నాట్లకు వలస కూలీలే ఆధారంగా మారారు.గత ఏడాదితో పోల్చితే ఈసారి కూలీలు ఎకరాకు రూ.500 అదనంగా తీసుకుంటున్నా, రైతులు సకాలంలో పనులు పూర్తి చేసుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. డబ్బులు పెరిగినా పర్వాలేదు, నాట్లు సకాలంలో పూర్తవ్వాలని రైతులు చెబుతున్నారు. వలస కూలీల సహాయంతో వరి నాట్లు పూర్తిచేసుకుంటూ రైతులు ఊపిరి పీలుస్తున్నారు.

## ఫ్యాక్టరీలలో కనిపించని సేఫ్టీ..

మెదక్, జూలై 30, ఫ్యా క్టరీలలో పనిచేసే కార్మికుల ప్రాణాలు గాల్లో దీపాలుగా తయారయ్యాయి. ఫ్యాక్టరీలలో తరచు ప్రమాదాలు జరగడం వల్ల కార్మికులకు భద్రత కరువైంది. విధులకు వెళ్లిన కార్మికుడు క్షేమంగా ఇంటికి వచ్చేవరకు కుటుంబీ కులు టెన్షన్ తో ఎదురుచూసే పరిస్థితులు ఉన్నాయి. మేడ్చల్ లోని ఇండస్ట్రియల్ ఏరియాలో నెల రోజుల్లో రెండు ప్రమాదాలు జ రిగాయి. ప్రాణం నష్టం జరగకున్నప్పటికీ కా ర్మికులు తీవ్ర గాయాల పాలయ్యారు.నెల రోజుల క్రితం ఒక ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి శ్రీనివాసరెడ్డి అనే కార్మికుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. తాజాగా ఎస్ ఆర్ హెచ్ రబ్బర్ ఫ్యాక్టరీలో పైపులు తయారు చేసే సమయంలో సేఫ్టీ వాల్ పనిచేయకపోవడం తో పేలుడు సంభవించింది. ఆ సమయంలో అక్కడ 20 మంది కార్మికులు పనిచేస్తున్నా రు. పేలుడు సంభవించడంతో పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. పేలుడు తీ వ్రతకు 150 మీటర్ల దూరంలో ఉన్న మరో కంపెనీ పాక్షికంగా దెబ్బతిన్నది. అదృష్టవశా త్తు ప్రాణ నష్టం జరగలేదు.కానీ ఫ్యాక్టరీ నిర్ల క్ష్యం బహిర్గతమైంది. జిల్లాలో పెద్ద సంఖ్యలో ఫ్యాక్టరీలు ఉన్నాయి. మేజర్ ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. షార్ట్ సర్క్యూట్, రియాక్టర్లు, బాయిలర్లు పేలడం, మెటీరియల్ తగలబడడం వంటి కారణాలవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. యాజ మాన్యాల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు జరుగు తున్నాయి. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్లను పాటించకపోవడం, నిర్వహణ లోపం, ప్ర మాదకర కెమికల్స్, ఎక్విప్మెంట్స్ సరిగా హ్యాండ్లింగ్ చేయకపోవడం, మెషిన్లు, కెమికల్ రియాక్టర్ లపై పూర్తి అవగాహన కలిగిన నిపుణులు లేకపోవడం తదితర కారణాల వ ల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.కార్మికుల భద్రత కోసం చర్యలు తీసుకోవడంలో కంపెనీలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్లాంట్లను, యం త్రాలను తరచూ నిపుణులతో తనిఖీ చేయించాలి. లోపాలు ఉంటే సరి చేయాలి. ప్రమా దాలు జరిగినప్పుడు ఏమి చేయాలనే శిక్షణ కూడా ఇవ్వాలి. ప్రమాద సమయంలో అవసరమయ్యే మౌలిక సదుపాయాలు, పరికరా లు ఫ్యాక్టరీలో అందుబాటులో ఉండాలి. ఇ లాంటి సేఫ్టీ నిబంధనలు పాటించడం లేదు. ప్రతి ఆరు నెలలకోసారి సంబంధిత అధికారులు పరిశ్రమలను తనిఖీ చేయాలి. భద్ర తా చర్యలు ఏ మేరకు తీసుకుంటున్నారు? అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు తీసుకున్నారా? ఫ్యాక్టరీ మిషన్లు కండిషన్ లో ఉన్నా యా? బాయిలర్లు ఏ విధంగా పనిచేస్తున్నాయి తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలి. కానీ అధికారులు తనిఖీ చేయకుండానే యాజమా న్యాలతో కుమ్మక్కై అన్ని బాగున్నాయని నివేదికలు ఇస్తున్నారు. ఇటీవల సిగాచి పరిశ్ర మ లో జరిగిన ప్రమాద సమయంలో ఈ విష యం బహిర్గతమైంది. ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా అధికారులు కళ్ళు తెరవడం లేదు. మేడ్చల్ లో నెలరోజుల క్రితం ఒక ఫ్యాక్టరీలో పేలుడు సంభవిస్తే చర్యలు తీసుకోలేదు.అధికారులు కార్మికుల భద్రతపై చర్యలు తీసుకోవాలనికోరుతున్నారు.

## గొర్రెల స్కాం విచారణలో దూకుడు పెంచిన ఈడీ

హైదరాబాద్ జూలై 30, గొర్రెల స్కాం కేసు విచారణలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడుగా ముందుకెళ్తోంది. హైదరాబాద్లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ లో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. గొర్రెల కుంభకోణం కేసులో ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఈ స్కాం విలువ సుమారు రూ.700 కోట్ల వరకూ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు

## నేతన్నల రుణ మాఫీకి ప్రతిపాదనలు...

జయశంకర్ భూపాలపల్లి, జూలై 30,భూపాలపల్లి జిల్లాలో చేనేత కార్మికుల రుణమాఫీ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హత కలిగిన 140 మంది చేనేత కార్మికుల రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి, రాష్ట్ర కమిటీకి సిఫారసు చేసినట్లు తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. రుణమాఫీ ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భారం తగ్గి, వారి జీవనోపాధులు మెరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏడీ శ్రీకాంత్ రెడ్డి, వరంగల్ సీఈఓ వజీర్ సుల్తాన్, ఎల్డిఎం తిరుపతి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, చేనేత శాఖ డిడి జయరాజ్, డిసిఎవో శైలజ, విచారణ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు. పాల్గొన్నారు.

# జనాల్లోకి మంత్రులు...

విజయవాడ, జూలై 30, ఏపీలోమంత్రులు ఒక రకమైన భయం కనిపిస్తోంది. వారిలో స్పష్టమైన మార్పు కనిపిస్తుండడం విశేషం. 'మారండి లేకుంటే మార్చేస్తాను' అన్న సీఎం చంద్రబాబు హెచ్చరిక వారిలో గట్టిగానే పని చేస్తోంది. మంత్రులు నేరుగా ప్రజల్లోకి వెళ్లడంతో పాటు కీలక ప్రకటనలు చేస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థి వైసీపీకి గట్టి హెచ్చరికలే జారీ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రుల కదలికలు మారాయి. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటున్నారు. మారుమూల గ్రామాలకు సైతం వెళుతున్నారు. అయితే ఇదంతా సీఎం చంద్రబాబు హెచ్చరికల వల్లే సాధ్యమైందన్న టాక్ వినిపిస్తోంది. మారకపోతే మార్చేస్తాను అంటూ హెచ్చరికలే మంత్రులతో పని చేయిస్తున్నాయి అన్న టాక్ వినిపిస్తోంది. మంత్రుల దూకుడు చూస్తుంటే.. వారంతా సేఫ్ జోన్ లోకి వచ్చేందుకు ఆరాటపడుతున్నట్లు అర్థమవుతోంది.సోషల్ మీడియా వచ్చాక క్షణాల్లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణ పై తెగ ప్రచారం నడుస్తోంది. ఏకంగా ఎనిమిది మంది మంత్రులపై వేటు వేస్తారని టాక్ నడుస్తోంది. ఇలా తొలగింపు జాబితాలో ఉన్న మంత్రులు వీరేనంటూ నేరుగా ప్రకటిస్తున్నారు. దీంతో ఈ జాబితాలో ఉన్న మంత్రులు ఆందోళనకు గురవుతున్నారు. మంత్రి పదవి చేపట్టి ఏడాదికే పదవులు ఊడిపోతే.. తమ రాజకీయ జీవితానికే మాయని మచ్చగా మిగిలిపోతామని ఎక్కువమంది భయపడుతున్నారు. అందుకే కాలికి బలపం పట్టుకొని మరి నియోజకవర్గాల్లో తిరుగుతున్నారు. తమ జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే నిత్యం నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నాయి. దీంతో తామంతా సేఫ్ జోన్ లోకి వస్తామని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారుప్రస్తుతం రాష్ట్రమంతటా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మంత్రులంతా

## సీనియర్లు చివరి ప్రయత్నాలు

పాల్గొంటున్నారు. మహిళా మంత్రులు సైతం ఉత్సాహంగా హాజరవుతున్నారు. ఈ శాఖ, ఆ శాఖ అన్న తేడా లేకుండా.. అన్ని శాఖల మంత్రులు ప్రజల్లోకి వస్తున్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. అందులో జనసేన నుంచి ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు ఉన్నారు. మిగతా 19 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. అయితే ప్రధానంగా ఉత్తరాంధ్ర నుంచి ఓ ఇద్దరూ.. ఉభయగోదావరి జిల్లాల నుంచి మరో ఇద్దరూ.. కోస్తాంధ్ర పరిధిలో మరో ఇద్దరు.. రాయలసీమ నుంచి ఇద్దరు మంత్రులు సర్వేల్లో వెనుకబడ్డారని.. వీరందరిపై వేటు వేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సీనియర్లు సైతం ఎవరికి వారుగా మంత్రి పదవులు దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇదంతా మంత్రుల్లో కలవరం పెంచేలా ఉంది. అందుకే సీఎం ఆదేశించినట్లు ప్రజల మధ్యకు వెళ్లేందుకు సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని వాడుకుంటున్నారు.ప్రస్తుతం సీనియర్ మంత్రులుసైతం చురుగ్గానే పాల్గొంటున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబుతో పాటు మరో ముగ్గురు మంత్రులు సింగపూర్ పర్యటనలో ఉన్నారు. దీంతో మిగిలిన 16 మంది మంత్రులు జిల్లాల పర్యటనలో బిజీగా ఉన్నారు. మంత్రివర్గ విస్తరణ ప్రచారం ఒకవైపు.. సీనియర్ల ప్రయత్నాలు ఇంకోవైపు వారిలో కలవరానికి గురిచేస్తున్నాయి. అందుకే రెడ్, ఆరెంజ్ జోన్ నుంచి గ్రీన్ జోన్లోకి వచ్చేందుకు మంత్రులు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. కనీసం ఆరెంజ్ జోన్లోకి వచ్చినా.. తాము సేఫ్ జోన్ లోకి వస్తామని భావిస్తున్నారు. చూడాలి వారి ప్రయత్నాలు ఎంత వరకు వర్క్ అవుతాయో..?

# కాషాయ గూటికి వెల్లంపల్లి



విజయవాడ, జూలై 30, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. మరోవైపు కూటమి ప్రభుత్వం కేసులతో వెంటాడుతోంది. దీంతో కొంతమంది నేతలు సైలెంట్ అయ్యారు. మరికొందరు సొంత వ్యాపారాల్లో నిమగ్నమయ్యారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే 12 మంది అరెస్టు అయ్యారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు జరిగింది. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనిని ప్రచారం నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో కొంతమంది పక్క చూపులు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయవాడకు చెందిన ఓ మాజీ మంత్రి ఏకంగా బిజెపిలోకి వెళ్లేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పూర్వాశ్రమంలో స్నేహితులైన నేతల ద్వారా బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. అదే కానీ జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ దెబ్బ పడటం ఖాయం.మొన్నటి ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు వెల్లంపల్లి శ్రీనివాస్. కానీ ఆయన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి చేతిలో ఓడిపోయారు. అయితే ఓటమి నాటి నుంచి ఆయనలో ఒక రకమైన మార్పు కనిపిస్తోంది. వైసిపి హయాంలో దూకుడుగా వ్యవహరించినందున కూటమికి తప్పకుండా టార్గెట్ అవుతానని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే బిజెపిలో చేరేందుకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు విజయవాడ పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో బిజెపిలో పని చేసిన సమయంలో పివిఎన్ మాధవ్ మంచి స్నేహితుడు. ప్రస్తుతం ఏపీ బీజేపీ అధ్యక్షుడు కావడంతో.. వెల్లంపల్లి ఆయన ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాదులో ఇద్దరి చర్చలు పూర్తయ్యాయని.. వెల్లంపల్లి బిజెపిలోకి వెళ్లడం ఖాయమని పొలిటికల్ సర్కిల్లో ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది.ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి శ్రీనివాస్. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బిజెపిలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా మరోసారి పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. 2016లో వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. జగన్ క్యాబినెట్లో మంత్రి అయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమితో ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. మునుపటి మాదిరిగా వైసిపి లో యాక్టివ్ గా లేరు. అందుకే బిజెపిలో చేరతారని ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలపై నిఘా

విజయవాడ, జూలై 30, తెలుగు రాష్ట్రాల్లో బయటపడిన నకిలీ సంతానోత్పత్తి కేంద్రం స్కామ్ తీవ్ర సంచలనంగా మారింది. దానితో రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫెర్టిలిటీ సెంటర్స్ ) పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్లో కూడా తనిఖీలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ఓ లు ( డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారుతదనంతరం నిర్వహణ నియమాల మేరకు పని చేసే విషయాన్ని కూడా డిఎమ్హెచ్ఓలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారుఅధికారిక సమాచారం మేరకు రాష్ట్రంలో పని చేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెతికినపుడు వచ్చిన ఫెర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు ప్రభుత్వానికి తెలిసింది. రాష్ట్రంలో డిఎమ్హెచ్ఓ లు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 2024-25 లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫెర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫెర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు ఎన్ టీ అర్ జిల్లా డి ఎమ్ హెచ్ ఓ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్ పై తమ బృందంతో కలసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డి ఎమ్ హెచ్ ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా. నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఈ సెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతారని డిఎమ్ హెచ్ ఓ తెలిపారు. జరుగుతున్న పరిణామాలతో రాష్ట్రంలో ఎన్ని నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలు ఉన్నాయో అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అయితే పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ ఫెర్టిలిటీ సెంటర్లపై రైలు తీసుకుంటామని వైద్యశాఖ హామీ ఇస్తోంది.

# జగన్ లో మార్పు ఏంటో



విజయవాడ, జూలై 30, వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన నుదుటన బొట్టుతో రావడం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. పూజల్లాంటివి ఏమైనా చేసిన తర్వాత పురుషులు ఇలా బొట్లు పెట్టుకుంటారు. లేకపోతే ఆలయానికి వెళ్లినప్పుడు పెట్టుకుంటారు. ఇతర సందర్భాల్లో పెట్టుకోవడం తక్కువ. కానీ అలా ఆలయానికి లేదా పూజలు చేసి రావడం ఉండదు. అందుకే ఆయన బొట్టు ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. పీఏసీ భేటీలో జగన్ కీలక ప్రకటనలు చేశారు. పార్టీ తరపున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగినా వెంటనే యాప్లో నమోదు చేయొచ్చునని తెలిపారు. తగిన ఆధారాలను కూడా యాప్లో అప్లోడ్ చేయొచ్చునని కంప్లైంట్ ఆటోమేటిగ్గా మన డిజిటల్ సర్వర్లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులను పరిశీలిస్తామని.. ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఏదైతే నాటారో అదే చెట్టవుతుందని.. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఇదే సాంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మిథున్రెడ్డి అరెస్ట్ బాధాకరమని.. రాష్ట్రంలోని అంశాలకు మిథున్రెడ్డికి ఏం సంబంధం ఉందన్నారు. మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి ఆ శాఖను చూడలేదని.. కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు కంట్లో చెవిరెడ్డి నలుసులా మారాడని.. అందుకే తప్పుడు కేసు పెట్టి చెవిరెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. చెవిరెడ్డి కొడుకును కూడా జైల్లో పెట్టాలని కుట్ర పన్నారన్నారు. నందిగం సురేష్ సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగారు -గట్టిగా ప్రశ్నిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కాకాణిపై కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఇప్పుడు మళ్లీ మాజీ మంత్రి అనిల్పై తప్పుడు కేసు పెట్టారన్నారు. లేని అక్రమాలు చూపి తప్పుడు కేసులు పెడుతున్నారు - పార్టీలో క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారని ప్రజల తరపున ప్రశ్నించకుండా చేయాలనేదే బాబు ఉద్దేశమని జగన్ అన్నారు. రాష్ట్రంలో అసలు పరిపాలనే కనిపించడం లేదన్నారు. సూపర్ సిక్స్ సహా ఏ హామీ అమలు చేయలేదని.. పాలనలో ఘోర వైఫల్యం చెందారు కాబట్టే ఈ తప్పుడు కేసులు అని ఆరోపించారు. మాజీ మంత్రి రోజాపై తీవ్రంగా దుర్భాషలాడారు.. బీసీ మహిళ, జడ్పీ ఛైర్ పర్సన్ హారికపై నేరుగా దాడులు చేశారన్నారు. వైసీపీలో ఉన్న మహిళలకు ఆత్మగౌరవం ఉండదా అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లపరెడ్డిపై హత్యాయత్నమే లక్ష్యంగా దాడులు చేశారు. మాజీ ఓం పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లలేకపోతున్నారు - ఏకంగా సీఐ గన్ చూపి భయపెట్టే ప్రయత్నం చేశారు- కొంతమంది పోలీస్ అధికారులు అవినీతిలో భాగస్వామ్యం అయ్యారని ఆరోపించారు.

# కేబినెట్ లోకి ఎమ్మెల్సీ గ్రీష్మ..?

కడప, జూలై 30, ఏపీలో మంత్రివర్గ విస్తరణ పై రకరకాల చర్చ నడుస్తోంది. జూనియర్లను తప్పించి సీనియర్లకు అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతోంది. విపక్ష వైసిపిని ఎదుర్కోవడంలో మంత్రులు వెనుకంజలో ఉన్నారని సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అందుకే ఓ నలుగురు మంత్రులను తప్పించి.. ఫైర్ బ్రాండ్లను క్యాబినెట్ లోకి తీసుకుంటారని గత కొంతకాలంగా విస్తృతమైన చర్చ నడుస్తోంది. అయితే ఈ ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ ఖండించింది. అయితే సాధారణంగా తెలుగుదేశం పార్టీలో ఒక ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. ఏదైనా అంశంపై లీకులు ఇచ్చి.. ప్రచారం జరిగేలా చేస్తారు. దానిపై వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు సైతం చంద్రబాబు మొగ్గు చూపిన నేపథ్యంలో రకరకాల చర్చ అయితే సాగుతోంది. అయితే ఈసారి శాసనమండలి నుంచి మంత్రివర్గంలోకి ఒకరిద్దరిని తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే ఎవరికి ఇస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీ. ఆ సమయంలో చంద్రబాబు సీనియర్ నేతలను మంత్రులుగా తీసుకున్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు పొంగూరు నారాయణ ఎమ్మెల్సీలుగా ఉండేవారు. వారిని క్యాబినెట్ లోకి తీసుకున్నారు చంద్రబాబు. ఇద్దరూ సీనియర్ నేతలే. టిడిపి ఆవిర్భావం నుంచి యనమల రామకృష్ణుడు సేవలందిస్తూ వచ్చారు. ఒక్కసారి మాత్రమే స్పీకర్ గా పని చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి మంత్రి అవుతూ వచ్చారు. అయితే 2014 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఎమ్మెల్సీగా ఉండగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మరోవైపు పార్టీకి విస్తృత సేవలు అందించినందుకు నేరుగా మంత్రివర్గంలోకి నారాయణను తీసుకొచ్చారు. తరువాత ఎమ్మెల్సీ ని చేశారు.అయితే ఈసారి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. కానీ శాసనమండలి నుంచి ఎవరిని క్యాబినెట్లోకి తీసుకోలేదు.

# 13.5 లక్షల వజ్రం

కర్నూలు జూలై 30, కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలం మరోసారి వజ్రాల వార్తలతో హైలైట్ అయింది. దిగువ చింతలకొండ గ్రామానికి చెందిన ఓ రైతు రెండు రోజుల క్రితం పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విలువైన వజ్రాన్ని కనుగొన్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆ వజ్రాన్ని సోమవారం విక్రయించగా అదే మండలం చెన్నంపల్లికి చెందిన కొత్త వ్యాపారి రూ.13.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రాంతంలో వజ్రాల లభ్యత కొత్తది కాదు. జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, ఉప్పర్లపల్లి వంటి గ్రామాల రెవెన్యూ పొలాల్లో ఇటీవలి కాలంలో వజ్రాలు కనిపిస్తూ ఉన్నాయి. అయితే, ఈ ఏడాది కొత్తగా పెండేకల్లు, డీసీకొండ ప్రాంతాల్లో కూడా వజ్రాల కలిక తెలియడం విశేషం.గతంలో కూడా రాంపల్లి గ్రామంలో ఇద్దరు రైతులు వజ్రం కనుగొనగా, దానిని విక్రయించిన తర్వాత లాభం పంచుకునే విషయంలో తలెత్తిన విభేదాల నేపథ్యంలో పోలీసులు ఆ వజ్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అధికారులు దానిని కూడా తమ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వజ్రాలు ఎంత విలువైనవైనా సరే, వాటిని స్థానిక వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జొన్నగిరి, పెరవలి, గుత్తి, అనంతపురం ప్రాంతాల నుంచి వ్యాపారులు కలసి వచ్చి రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు వజ్రాలు తీసుకుపోతున్నట్లు చర్చ నడుస్తోంది.



# రాజమండ్రిలో ఫ్యామిలీ మల్టీప్లెక్స్

రాజమండ్రి, జూలై 30, ఆంధ్రప్రదేశ్లోని రాజమండ్రిలో సినిమా చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రకృతి వేదిక అనే సంస్థ దేశంలోనే మొదటిసారిగా, కొత్తగా విడుదలయ్యే సినిమాలను కూడా చూపించే ప్రైవేట్ సినిమా థియేటర్లను ప్రారంభించింది. ఇవి కేవలం ఫ్యామిలీలు, ఫ్రెండ్స్ గ్యాంగ్స్ కోసం ప్రత్యేకంగా బుక్ చేసుకోవచ్చు. ఇది సినిమా చూసే అనుభూతిని పూర్తిగా మార్చబోతోంది. క్యూబ్ సినిమా టెక్నాలజీస్తో కలిసి, ప్రకృతి వేదిక తమ కాంప్లెక్స్లోనే రెండు ప్రత్యేకమైన 20 సీట్ల లగ్జరీ థియేటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో ఒక వైపు సొంతంగా సినిమా చూస్తున్నామనే ఫీలింగ్, మరోవైపు కొత్త సినిమా మొదటి రోజు చూసే థ్రిల్ రెండూ ఉంటాయి. ఈ కొత్త కాన్సెప్ట్ను మినీ మల్టీప్లెక్స్ అని పిలుస్తున్నారు. ఇందులో రెండు వేర్వేరు స్క్రీన్లు ఉంటాయి. ఒక్కో స్క్రీన్ను ఒకే కుటుంబం లేదా ఒకే గ్రూప్ బుక్ చేసుకోవచ్చు. దీనివల్ల ప్రేక్షకులు కొత్త సినిమాలను జనాల రద్దీ లేకుండా, చాలా సౌకర్యంగా చూడొచ్చు. డిజిటల్ సినిమా సొల్యూషన్స్లో ముందున్న క్యూబ్ సినిమా టెక్నాలజీస్తో కలిసి పని చేయడం వల్ల, ఇక్కడ సినిమా హాల్లో ఉండే అద్భుతమైన సౌండ్, పిక్చర్ క్వాలిటీతో పాటు, సినిమా డిస్ట్రిబ్యూటర్ల నెట్వర్క్తో నేరుగా అనుసంధానమై ఉంటుంది. భారతదేశ వినోద మార్కెట్లో ఇది ఒక పెద్ద మార్పు. చాలా చోట్ల ప్రైవేట్ స్క్రీనింగ్ రూమ్లు ఉన్నా, వాటిలో సొంతంగా ఓటీటీ నుంచి తెచ్చుకున్న సినిమాలు మాత్రమే చూడగలం. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సినిమాలను వాణిజ్యపరంగా ప్రదర్శించడానికి లైసెన్స్ పొందిన మొదటి సంస్థ ప్రకృతి వేదిక. అంటే, డిస్ట్రిబ్యూటర్లు విడుదల చేసే కొత్త సినిమాలను చట్టబద్ధంగా ఇక్కడ చూపించవచ్చు. ప్రకృతి వేదిక వ్యవస్థాపకుడు జి.వి. శ్రీరాజ్ మాట్లాడుతూ.. "ఈ కమర్షియల్ లైసెన్స్ పొందడం, క్యూబ్ సినిమా లాంటి పెద్ద సంస్థతో కలిసి పని చేయడం చాలా ముఖ్యం. దీనివల్ల మేము అధికారికంగా సినిమా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లో భాగమయ్యాం. దేశంలోనే ఈ లెవల్లో మొదటిసారిగా, చట్టబద్ధమైన, మంచి క్వాలిటీ ఉన్న సినిమా చూసే అనుభవాన్ని అందిస్తున్నాం" అని చెప్పారు కుటుంబాలు, స్నేహితుల బృందాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారతదేశంలో ఇది మొట్టమొదటి కమర్షియల్ థియేటర్. అంతేకాదు, థియేటర్ లోపల ఆహారంతో పాటు ఆల్కహాల్ అందించడానికి కూడా ఏపీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నుంచి లైసెన్స్ పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ప్రస్తుతం పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్ట్ను నడిపించే వ్యక్తి జి.వి. శ్రీరాజ్. క్యూబ్ సినిమాతో కలిసి కొత్త సినిమాలను ప్రదర్శించే ఈ ప్రాజెక్ట్ను ఆయనే ప్రారంభించారు. ఆయనకు బిజినెస్, టెక్నాలజీ, ప్రజా సంబంధాలపై మంచి అవగాహన ఉంది. మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్ కుమారుడు కావడంతో, ఆయనకు ప్రాంతీయ పరిపాలన, రాజకీయాలపై మంచి పట్టు ఉంది. శ్రీరాజ్ ఆంధ్రప్రదేశ్కు చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్నారు.శ్రీరాజ్ కంప్యూటర్ సైన్స్లో బీ.టెక్, ఇంగ్లాండ్లోని లీడ్స్



మెట్రోపాలిటన్ యూనివర్సిటీ నుండి ఎంబీఏ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఒ పొలిటికల్ సైన్స్ నుండి ఇంటర్నేషనల్ రిలేషన్స్లో డిగ్రీ చేశారు. ఈ ప్రాజెక్ట్ సోషల్ మీడియాలో యూట్యూబర్ అన్విత వ్లాగ్స్ ద్వారా చాలా పాపులర్ అయింది. అన్విత జి.వి. శ్రీరాజ్ భార్య. ఈ థియేటర్లు ప్రకృతి వేదిక కాంప్లెక్స్లో భాగంగా ఉన్నాయి. ఇక్కడ ఎ3 ఫుడ్ కోర్ట్, ఒక మంచి స్విమ్మింగ్ పూల్, పెళ్లిళ్లు, పార్టీలు, కార్పొరేట్ ఈవెంట్ల కోసం పెద్ద ఇండోర్, అవుట్డోర్ హాళ్లు కూడా ఉన్నాయి. ఇప్పుడు మొత్తం 20 సీట్ల థియేటర్ను బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది.

# అంజీర్ పండ్లను తింటే అద్భుతమైన ప్రయోజనాలు..!!



అంజీర్. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోంది. అంజీర్ పండ్లతోపాటు ఇవి డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లు మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తాయి. కానీ డ్రై ఫ్రూట్స్ మాత్రం ఎప్పుడూ లభ్యం అవుతాయి. అంజీర్ పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. రాత్రి పూట 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తింటే ఎంతో మేలు జరుగుతుంది. అంజీర్ తో జీర్ణ వ్యవస్థ తో పాటుగా శరీరంలో అనేక భాగాలకు ప్రయోజనం కలుగుతుంది. డ్రై ఫ్రూట్స్ లో అంజీర్ కు ప్రత్యేక స్థానం ఉంది. వీటిల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్దకం సమస్య ఉండదు. వీటి ద్వారా జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లతోపాటు పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను ఉదయం తింటే శరీరానికి రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. అంజీర్ పండ్లలో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి ఎముకలు పటిష్టంగా మారేలా చేస్తాయి. అంజీర్ పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషకాల శాతం మరింత పెరుగుతుంది. అంజీర్ తీసుకోవటం వలన ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా మెనోపాజ్ దాటిన మహిళలకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. వెన్నెముక సమస్యలు రాకుండా ఉంటాయి. వీటిని తింటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. షుగర్ ఉన్నవారు సైతం ఈ పండ్లను నిర్భయంగా తినవచ్చు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. ఆ కోటా టికెట్లు పెంపు, దర్శనంలో కీలక మార్పు..!! అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిపోతాయి. ఫలితంగా క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. రోజూ రాత్రి 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

# స్వీట్స్ ఎక్కువ తింటున్నారా? అయితే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే!



చాలామంది విపరీతంగా స్వీట్లు తింటూ ఉంటారు. అయితే స్వీట్లు తినడం మంచిదేనా? వీటిని తింటే ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది? అసలు స్వీట్ల విషయంలో మనం తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు ఏమిటి? అనేది ప్రస్తుతం మనం చూద్దాం. చక్కెర ఉండడం వల్ల స్వీట్స్ ఆరోగ్యానికి హాని మనం తినే స్వీట్లలో ఎక్కువ చక్కెర మోతాదు ఉంటుంది. ఇది మనకు అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. సహజంగా శుభకార్యాలలో, పండుగలు, పబ్బాలు సమయంలో ఎక్కువగా స్వీట్లు తింటూ ఉంటారు. సహజంగా స్వీట్లలో చక్కెరే ఉండడం వల్ల ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. స్వీట్లు తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, పరిమితిని మించి స్వీట్లు తినడం ఏమాత్రం మంచిది కాదని సూచిస్తున్నారు. ఈ స్వీట్స్ లో చక్కెర ఎక్కువ అధిక చక్కెర ఉన్న స్వీట్లు తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని, ఊబకాయం, షుగరు, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా లడ్డూ, జిలేబి, గులాబ్ జామున్ వంటి స్వీట్లలో చక్కెర శాతం ఎక్కువ. వీటిని ఎక్కువగా తింటే ఆరోగ్యానికి మరింత ప్రమాదం వస్తుందని అంటున్నారు. ఖనీలివతీవట ఃఎ చక్కెర ఎక్కువ ఉన్న స్వీట్లను మితంగా తినాలని నిపుణుల హెచ్చరిక స్వీట్లు తినాలనుకుంటే ఇటువంటి చక్కెర ఎక్కువ ఉన్న స్వీట్లను మితంగా తినాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వీట్లలో చక్కెర మోతాదు గురించి అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. చక్కెర వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోవడానికి సహాయపడుతుంది. దీని ద్వారా ప్రజలు ఆహారం విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. జాగ్రత్త స్వీట్స్ తినే విషయంలో జాగ్రత్త సాంప్రదాయ స్వీట్లకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయి. పంచదారకు బదులుగా తేనె వంటి సహజమైన తీపి పదార్థాలను వాడవచ్చు . స్వీట్లు చేసేటప్పుడు చక్కెర మోతాదును తగ్గించవచ్చు. ఈ మార్పులు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే ఇష్టమైన స్వీట్లను ఆస్వాదించవచ్చు. స్వీట్స్ తినే విషయంలో అవగాహన పెంచుకోవడం, పరిమితి పాటించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కొంతవరకు కాపాడుకోవచ్చు. సరైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా, భారతీయ స్వీట్లను ఆనందిస్తూనే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# గర్భిణీ స్త్రీలు బొబ్బట్లు తింటున్నారా..?



గర్భధారణ సమయంలో ఆహారం విషయంలో చాలామంది మహిళలకు అనేక సందేహాలు ఉంటాయి. సాంప్రదాయ వంటకమైన బొబ్బట్లు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. బొబ్బట్లు తినవచ్చా? గర్భధారణ సమయంలో బొబ్బట్లు తినవచ్చు, అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. బొబ్బట్లు మైదా పిండి, శనగపప్పు, బెల్లం/చక్కెర, నెయ్యితో తయారు చేస్తారు. ఇవి సాధారణంగా సురక్షితమైనవే. కానీ, మితంగా తీసుకోవడం ముఖ్యం. "ప్రభుత్వ హాస్టల్‌లో గర్భవతులైన ఇద్దరు బాలికలు .కారణం ఎవరో తెలుసా..?" ఆరోగ్య ప్రయోజనాలు: శక్తిని అందిస్తాయి: బొబ్బట్లలో ఉండే పిండి పదార్థాలు (కార్బోహైడ్రేట్లు) మరియు బెల్లం తక్షణ శక్తిని అందిస్తాయి. గర్భధారణ సమయంలో అలసట సాధారణం కాబట్టి, ఇది కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఐరన్ లభిస్తుంది: బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. గర్భిణులకు రక్తహీనత రాకుండా ఉండటానికి ఐరన్ చాలా అవసరం. బొబ్బట్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన కొంత ఐరన్ లభిస్తుంది. జీర్ణక్రియకు సహాయం: శనగపప్పులో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. గర్భధారణ సమయంలో మలబద్ధకం ఒక సాధారణ సమస్య. అయితే, శనగపప్పులో ఉండే ఫైబర్ కొంతవరకు ఉపశమనం కలిగించవచ్చు.' నెయ్యి ప్రయోజనాలు: బొబ్బట్లు తయారుచేయడానికి ఉపయోగించే నెయ్యి ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తుంది. ఇది కొవ్వులో కరిగే విటమిన్లను (ం, ఆ, ఇ, ఐ) శరీరం గ్రహించడానికి సహాయపడుతుంది. ప్రోటీన్: శనగపప్పులో ప్రోటీన్ ఉంటుంది, ఇది కండరాల పెరుగుదలకు మరియు కణాల మరమ్మత్తుకు అవసరం. గమనించాల్సిన అంశాలు: మితంగా తీసుకోవాలి: బొబ్బట్లలో కేలరీలు మరియు చక్కెర ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, మధుమేహం లేదా గర్భధారణ మధుమేహం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బొబ్బట్లు శుభ్రమైన వాతావరణంలో, తాజాగా తయారు చేసినవి తినడం మంచిది. మైదాకు బదులు: వీలైతే, మైదాకు బదులుగా గోధుమ పిండి లేదా ఇతర పోషకమైన పిండిని ఉపయోగించడం ద్వారా బొబ్బట్లను మరింత ఆరోగ్యకరంగా మార్చు కోవచ్చు. మొత్తం మీద, గర్భధారణ సమయంలో బొబ్బట్లను అప్పుడప్పుడు, మితంగా తీసుకోవడం వల్ల ఎటువంటి సమస్య ఉండదు. అయితే, ఏదైనా కొత్త ఆహారం విషయంలో సందేహాలుంటే, మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# హార్ట్ ఎటాక్ ముప్పు తప్పాలంటే.. ఈ మార్పులు అవసరం..!!



హార్ట్ ఎటాక్. ఈ మధ్య కాలంలో ఆందోళన కలిగిస్తోంది. వయసుతో సంబంధం లేకుండా ప్రాణాల ను బలి తీసుకుంటోంది. గుండెపోటు రావటానికి అనేక కారణాలు ఉంటాయి. ప్రధానంగా శరీరం లోని కొలెస్ట్రాల్ స్థాయి గుండె పైన ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. అధిక మొత్తంలో కొలెస్ట్రాల్ నిల్వలు పేరుకోవటమే ఎక్కువ మందిలో గుర్తించిన కారణం. రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా, హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇందుకు గాను నిత్యం మనం తీసుకునే ఆహారం.. జీవన శైలిలో పలు మార్పులు చేసుకోవాలి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు, ట్రై గ్లిజరైడ్స్ స్థాయిలు అధికంగా ఉంటే గుండెకు నష్టం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే హెచ్‌డీఎల్ అంటే మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుకోవాలి. ఇందు కోసం ఓట్స్ మేలు చేస్తాయి. ఓట్స్‌లో సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌కు అతుక్కుంటుంది. అది బయటకు వెళ్లేలా చేస్తుంది. కనుక ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే గుండె పోటు రాకుండా నివారించవచ్చని సూచిస్తున్నారు. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో పప్పు దినుసులు, శనగలు, పచ్చి బఠానీలు కూడా ఎంతగానో మేలు చేస్తాయి. వీటిల్లోనూ సాల్యుబుల్ ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె పోటు రాకుండా చేస్తుందిని సూచిస్తున్నారు. బాదంపప్పు, వాల్ నట్స్, చియా విత్తనాలు, అవిసె గింజలు వంటి ఆహారాలను తీసుకోవాలి. వీటిల్లో ఉండే మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే వీటిని రోజూ నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది. సాల్మన్, మాకరెల్, హెర్రింగ్, ట్యూనా వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ తింటే ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. బీపీ నియంత్రణలో ఉండేలా చేస్తాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటే గుండె పోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. ఐటీ ఉద్యోగాల ఊచకోత, ఒకేసారి 12 వేల మందిపై వేటు- లిస్టులో నెక్ట్స్..!! పాలకూర జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె, నైట్రేట్స్ రక్త నాళాలను వెడల్పుగా చేస్తాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుండాలి. వీటితో పాటుగా రోజు నడక, శారీరక వ్యాయామం, మంచి నిద్ర, ఒత్తిడి తగ్గించుకోవటం ద్వారా గుండె పోట్లకు దూరంగా ఉండవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# కంటి చూపు తగ్గేదేలే .. ఇదిగో పాశుపతాస్త్రం!

సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అటువంటి కళ్ళు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏ పనైనా చేయగలుగుతాం. కళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కాపాడుకోవడానికి ముఖ్యంగా ఆహారం పైన శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. మనం తినే ఆహారం మన కంటి ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తుంది? కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే ఏమి తినాలి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. కళ్ళ ఆరోగ్యం కోసం ఇవి తినండి కంటి ఆరోగ్యానికి ముఖ్యంగా ఆకుకూరలు తినాలి. ఆకుకూరల్లో విటమిన్ ఏ ఉంటుంది. పాలకూర, బచ్చలి కూర, తోటకూర వంటి ఆకుకూరలలో లుటిన్, జియాక్సంతిన్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లను తినడం కూడా కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నారింజ, బత్తాయి, నిమ్మ వంటి పండ్లు విటమిన్ సి తో కూడుకొని ఉంటాయి. ఈ పండ్లను తినడం కంటిలోని నా రక్తనాళాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇవి బాగా తింటే మీ కళ్ళు హెల్దీగా ఉంటాయి కళ్ళు బాగా కనిపించాలంటే కంటి ఆరోగ్యం బాగుండాలంటే చేపలను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. చేపలలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అలాగే గుడ్లు కూడా కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గుడ్లలో ఉండే విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది .ఇక మనం తీసుకునే ఆహారంలో నట్స్, సీడ్స్ కూడా మన కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. పప్పు ధాన్యాలతోనూ కంటి ఆరోగ్యం మినుములు, శనగలు మరియు బీన్స్ జింక్‌ను అందిస్తాయి. ఇది కంటి ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనది. జింక్ విటమిన్ ంని కాలేయం నుండి రెటినాకు రవాణా చేయడంలో సహాయపడుతుంది. పప్పు ధాన్యాలను తినడం రాత్రి దృష్టిని మెరుగుపరచడంలో, వయస్సుతో సంబంధిత మాక్యులార్ డిజెనరేషన్‌ను నివారించడంలో



సహాయపడుతుంది. అయితే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే ఆహారమే కాదు నీరు కూడా కంటి ఆరోగ్యానికి అవసరం బాదంపప్పు, వాల్నట్స్, జీడిపప్పు వంటివి విటమిన్ ఈ తో పాటు ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్, జింక్‌లను అందిస్తాయి. ఇవి మన కంటి ఆరోగ్యం మెరుగుపడటానికి దోహదం చేస్తాయి. మనం తీసుకునే ఆహారంలో క్యారెట్ కూడా విటమిన్ ఏ తో నిండి ఉండటం వలన మన కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. అంతేకాదు సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవడం, తగినంత నీరు తీసుకోవడం మన కంటి ఆరోగ్యానికి కీలకమైనవి.



సినిమా



# మహావతార్ నరసింహ అద్భుతం

## చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్

ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.




# కింగ్డమ్ నుంచి రగిలే రగిలే లిరికల్ సాంగ్ విడుదల

## తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన సూర్య




విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో రానున్న 'కింగ్డమ్' గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కింది. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు 'మృత్యువు జడిసేలా.. శత్రువు బెదిరేలా..పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. ఈసందర్భంగా చెన్నైలో ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు–చేశారు. అందులో విజయ్ మాట్లాడుతూ హీరో సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీ–జర్‌కు వాయిస్ ఓవర్ ఇస్తారా అని అడగ్గానే అంగీకరించారని తెలిపారు. కింగ్డమ్' కథ అనుకోగానే దీన్ని తమిళంలో కూడా కచ్చితంగా విడుదల చేయాలని భావించాం. ఈ సినిమా విడుదలకు ముందు ముఖ్యంగా ఇద్దరికి కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో ఒకరు హీరో సూర్య. నాకు మొహమాటం ఎక్కువ. ఎవరిని సాయం అడగలేను. 'కింగ్డమ్' తమిళ టీజర్‌కు సూర్య వాయిస్ ఇస్తే బాగుంటుందని దర్శకుడు తెలిపారు. నేను ఈ మాట అడగ్గానే సూర్య ఓకే చెప్పారు. ఆయన పవర్‌ఫుల్ వాయిస్ టీజర్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చేసింది. థాంక్యూ సూర్య అన్న అని అన్నారు. ఇక రెండో వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్.. అతడు ఈ సినిమాకు ప్రాణం పెట్టాడు. ఇప్పటికీ దీని పనుల్లోనే బిజీగా ఉన్నాడు. అతడిని కిడ్నాప్ చేసి నాతోపాటే ఉంచుకోవాలని ఉంది. ఈ సినిమా విషయంలో నేను చెప్పిన అప్‌డేట్స్ కంటే అనిరుధ్ చెప్పినవే వైరల్ అయ్యాయి. ఇటీ–వల జరిగిన ఈవెంట్‌లో కూడా ఈ చిత్రం మా అందరికీ మైల్‌స్టోన్ అవుతుందని అనిరుధ్ చెప్పాడు. ఆ మాటనే ఎంతోమంది షేర్ చేశారు. మరో రెండు రోజుల్లో 'కింగ్డమ్' మీ ముందుకురానుంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.

# వార్నర్‌కు బాహుబలి కిరీటం

డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. తెలుగు సినిమా పాటలకు తనదైన ÷–టసైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కిరీటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.





# చందమామల కథ స్ఫూర్తితో విశ్వంభర




చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'కి సంబంధించిన ఆసక్తికర విషయాల కోసం చిరు అభిమానులతో పాటు– సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా చిత్ర దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంగతులు పంచుకున్నారు. దీని టీజర్ విడుదలయ్యాక 'అవతార్'కు కాపీ అంటూ వచ్చిన ట్రోల్స్‌పై మాట్లాడారు. టీజర్ నాకు నచ్చింది కాబట్టి నేను రిలీజ్ చేశాను. అందులో కనిపించిన పాప కాస్ట్యూమ్‌ను చూసి అందరూ నేను అవతార్ సినిమా కాపీ చేసి దాన్ని రూపొందించానని అన్నారు. టీజర్‌లో కనిపించిన కొండలు,ఆ పాప చెవులు చూసి అలా భావించారు. కానీ, కొండలను 'అవతార్' కంటే ముందు ఎన్నో సినిమాల్లో చూపించారు. ఇక చెవులు కూడా పెద్దగా ఉండడం గతంలో చాలా సినిమాల్లోని పాత్రల్లో చూపారు. నేను చందమామ కథలు చూసి స్ఫూర్తి పొంది అలా కాస్ట్యూమ్ డిజైన్ చేయించాను. అవతార్ చూసి కాపీ కొట్టాననే బదులు ఈ కథలను చూసి కాపీ కొట్టాను అంటే చాలా ఆనందించేవాడిని. చందమామ కథల్లో జ్వాలాదీపం అనే సిరీస్ ఉంటుంది. అందులో ఉన్నవే అవతార్‌లో చూపించారని అన్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్స్ ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. మెయిన్ హీరోయిన్ త్రిష, సెకండ్ లీడ్ ఆషిక వాళ్లిద్దరు మాత్రమే ఉన్నారు. విడిగా నటీమణులు కొన్ని పాత్రల్లో కనిపిస్తారు. స్క్రీన్‌పై వీళ్లందరూ చాలా ఫ్రెష్‌గా ఉంటారు. వీఎఫ్ఎక్స్ వర్క్ కారణంగానే దీని విడుదల ఆలస్యమవుతుంది.



# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి




పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని –క్లైమాక్స్ పూర్తయినట్లు– తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



# చాపిరి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు"



కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ రాష్ట్ర గృహనిర్మాణ మరియు ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితరులు.

అనంతపురం(విజయసారథి):కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని చాపిరి గ్రామంలో బుధవారం నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ టి.డి.పి." కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ మరియు ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారు, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో ముందుగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజలకు సవివరంగా వివరించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ చాపిరి గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలు చూపిన ఆదరణకు మనస్ఫూర్తిగా ధన్యవాదాల తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చరిత్రగా 164 సీట్లు ఇచ్చి మమ్మల్ని ఆదరించిన మీ అందరికీ ధన్యవాదాలు, విజయం మా బాధ్యతను ఎంతగానో పెంచాయన్నారు. గత ప్రభుత్వంలో గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పుకుంటున్నారని, కానీ మీరు గమనిస్తే అధికారంలోకి వచ్చాక పెన్షన్ ని నాలుగు వేలకు పెంచి ఏడాది కాలంలో ఒక్కొక్కరికి 48 వేల రూపాయలు అందజేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఉన్న అందరూ చదువుకుంటున్న పిల్లలకు 15 వేలు రూపాయలు జమ చేశామన్నారు. వచ్చే ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు అందజేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. హెచ్.ఎల్.సి కెనాల్ లో 2,400 క్యూసెక్కుల నీరు ప్రవహించలసి ఉంటే 35 కోట్ల రూపాయల ఖర్చు చేసి మరమ్మతులు చేపట్టి 2,000 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా చర్యలు చేపట్టామని, దీనిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. హంద్రీనీవా సృజల స్రవంతికి 3,800 కోట్ల ఖర్చుతో కాలువ వెడల్పు చేసి నీరు అందేలా చర్యలు చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. బిటిపి కాలువ పనులు పునఃప్రారంభోత్సవం చేసి ఎమ్మెల్యే సొంత నిధులతో పనులు చేపట్టారని, ఎగువ పెన్నా గేట్ల మరమ్మతులు చేశామన్నారు. పవన విద్యుత్, సౌర విద్యుత్ ను ప్రోత్సహించే విధంగా పలు రాయితీలు అందిస్తూ.. సీమలో పరిశ్రమలు, సోలార్, విండ్ మిల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు నిరంతరం శ్రమిస్తూ భరోసా కల్పించి, నూతన పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.సంక్షేమ కార్యక్రమాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇచ్చే కార్యక్రమం చేస్తామన్నారు. గ్రామంలో కొండ మీద ఇళ్లు ఉన్నవారికి కొత్తగా స్థలాలు, ఇళ్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, కొత్త రేషన్ కార్డులు, అర్హత ఉన్న వారికి కొత్త పెన్షన్లు అందిస్తామన్నారు. గ్రామంలో తప్పకుండా కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి ఎంతో వెనుకబడి పోయిందని, తమ ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. చాపిరి గ్రామంలో రాళ్ల గుట్టపై ఉన్నామని ఇళ్లు కావాలని చాలామంది అడుగుతున్నారని, గ్రామంలో రాళ్ళగుట్టపై ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి చర్యల కొరకు మంత్రిని కోరడమైనదన్నారు. చాపిరి గ్రామానికి దగ్గరలోని చెరువులో మొదట నీరు రావాల్సి ఉందని, గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని, గత ఆరు నెలలుగా నేను ఈ అంశాన్ని స్టడీ చేసి చెరువుకు నీరు వచ్చేలా సీఎం దృష్టికి, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి చెరువుకు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసినందుకు కృషి చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యపై పరిష్కార చర్యలు తీసుకుంటాం. మంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఒక కుటుంబంలోని అందరూ చదువుకుంటున్న పిల్లలకు నిబంధనల మేరకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేశామని, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు వారి నియోజక వర్గంలో గడప గడపకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన అందిస్తున్న అంశాలు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతోందని అన్నారు. గ్రామంలో 35 లక్షల రూపాయలను సిసి రోడ్లు కోసం, మాదిరెడ్డిపల్లిలో సిసి రోడ్ల కోసం 20 లక్షల రూపాయల మంజూరు చేయించామని తెలిపారు. అంతకుముందు దొడగట్ట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణకు, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## 32వ వార్డు పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం(విజయసారథి):పారిశుధ్య నిర్వహణకు, ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ దిశగా సేవలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం కార్పొరేటర్ కందుల నాగరాజుతో కలిసి 32వ వార్డులో పర్యటించిన ఆయన అక్కడి పరిస్థితులను గమనించారు. పారిశుద్ధ్య నిర్వహణ తీరును, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ క్రమంలో స్థానిక ప్రజలతో వివిధ అంశాలపై మాట్లాడారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. జీవీఎంసీ, వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా వైద్యపరమైన పరీక్షలు చేయాలని, సంబంధిత మందులను పంపిణీ చేయాలని చెప్పారు. వీధులను, కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న సమస్యలను, ఇతర అంశాలను స్థానిక కార్పొరేటర్ నాగరాజు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. జీవీఎంసీ, వైద్యారోగ్య, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవంగా చూసుకుందాం...

## అభిప్రాయాలు, సూచనలు పంచుకున్న హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులు

## కలెక్టరేట్లో తల్లిదండ్రులు, సీనియన్ సిటిజన్ల పోషణ ఉ సంక్షేమ చట్టం-2007పై అవగాహన సదస్సు



విశాఖపట్టణం(విజయసారథి):తల్లిదండ్రులను, వృద్ధులను ప్రేమతో చూసుకుందామని, అన్ని విధాలుగా గౌరవిద్దామని అధికారులు, హెరిటేజ్ ఇండియా ప్రతినిధులు పిలుపునిచ్చారు. నేటి యువతరం తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవించి నడుచుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. వృద్ధుల సంక్షేమం, సంరక్షణ కోసం వచ్చిన చట్టం ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జరిగిన వన్ డే వర్క్ షాప్ లో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు భాగస్వామ్యమయ్యారు. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ ఉ సంక్షేమ చట్టం - 2007పై సుదీర్ఘంగా చర్చించారు. అమలు విషయంలో అనుసరించాల్సిన విధానాలపై అవగాహన పెంచుకున్నారు.సదస్సులో భాగంగా హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులైన సీనియర్ జర్నలిస్టు చదలవాడ ప్రసాద్, అడ్వకేట్ కొంగారపు గణపతిలు పలు విషయాలపై అధికారులకు అవగాహన కల్పించారు. వృద్ధులకు అన్ని విధాలుగా సహకరించాలని, కొన్ని ప్రత్యేక అవసరాల్లో ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. కార్యాలయాలు, ఆసుపత్రులు, పోలీసు స్టేషన్లలో వారికి సులభంగా సేవలందించాలని చెప్పారు. చట్టం అమలు విషయానికి వస్తే ఆర్డీవోలు ట్రిబ్యునల్ అధికారిగా వ్యవహరిస్తారని, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మెంబర్ కన్వీనర్ గా ఉంటారని చెప్పారు. 60 రోజుల్లో సంబంధిత సమస్య పరిష్కారం కాని సమయంలో ఫిర్యాదుదారు అప్పీలేట్ ట్రిబ్యునల్ అయిన జిల్లా కలెక్టర్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. సివిల్ కోర్టుల పరిధిలో ఉన్న ఫిర్యాదుల విషయంలో ట్రిబ్యునల్ అధికారి జోక్యం చేసుకోరాదని స్పష్టం చేశారు. రాయితీపై వైద్య సహాయం అందించాల్సి ఉందని, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలను అందించాలని హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించేలా 150 మందికి సరిపడే విధంగా వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా 80 ఏళ్ల వయసు దాటిన వృద్ధులకు ప్రభుత్వం రూ.5 లక్షల వరకు బీమా కల్పిస్తుందని, దీనిపై అవగాహన కల్పించి సహకారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులను, వృద్ధులను సరిగ్గా చూసుకోకపోతే సంబంధిత వారసుల ఆస్తి హక్కు కూడా ఆటోమేటిక్ గా రద్దవుతుందని స్పష్టం చేశారు. గిఫ్ట్ డీడ్ విషయంలో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అనుసరించి ముందుకెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.వృద్ధుల కోసం కేజీహెచ్ లో సాయంత్రం పూట ప్రత్యేక ఓపీవయో వృద్ధుల సౌకర్యార్థం కేజీహెచ్ లో సాయంత్రం 4.00 నుంచి 6.00 గంటల వరకు ప్రత్యేక ఓపీ నిర్వహిస్తున్నట్లు కేజీహెచ్ ఆర్ఎంవో బంగారయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కొంతమంది గుర్తు తెలియని వృద్ధులు, భిక్షాటన చేసుకునే వారు అనారోగ్యంతో వస్తే వారి కోసం ప్రత్యేక సేవా వార్డు ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. వీరికి సేవలను మరింత విస్తృతం చేసేందుకు గాను యంత్రాంగం నుంచి సహకారం కావాలని, ప్రత్యేక సహాయకులను కేటాయించాలని ప్రస్తావించారు.టై బ్యాంక్ లో అందరూ స్వచ్ఛందంగా చేరాలివయో వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు గాను పైలట్ జిల్లా విశాఖపట్టణంలో అమలు చేస్తున్న టైం బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అందరూ స్వచ్ఛందంగా చేరాలని నిర్వాహకులు కోరారు. తగిన విధంగా తోడ్పాటు అందించాలన్నారు. టైం బ్యాంక్ విధానం దేశంలో 2019లో ప్రారంభమయ్యిందని, చాలా నగరాల్లో అమలవుతుందని ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్టణంలో 12 పిన్ కోడ్ లాగిన్ ఏరియాల్లో అమలవుతుందని వివరించారు. ఇందులో ఆర్థిక లావాదేవీలు ఉండవని, పరస్పర సహకారం మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా చేరొచ్చని వివరాలకు ఫోన్ 9440301311 నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు.కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాలు, సినీయర్ సిజిజన్ల సంక్షేమ శాఖ ఏడీ కవిత, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ప్రత్యేక ఉప కలెక్టర్లు సత్తిబాబు, మాధవి, సత్యపద్మ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సునామితో భారీగా ఎగిసిపడ్డ అలలు

## తీరానికి కొట్టుకు వచ్చిన తిమింగలాలు

## జపాన్ తీర ప్రాంతాన్ని అప్రమత్తం చేసిన అధికారులు

మాస్కో,జూలై30: సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా డయాచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామీ అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు- థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హస్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు- ఎన్హెచ్కే పేర్కొంది. ఇషినోమొకి పోర్టులో 50 సెంటీ-మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామీకి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు- అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్లపాటు- ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు- చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి.

# ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో "ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పై స్టేకు హోల్డర్స్ తో సమన్వయ సమావేశం"

తిరుపతి(విజయసారథి): బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, జూలై 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి రైల్వే స్టేషన్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించదమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ ద్వారా ప్రగతి సంస్థ తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు స్టేషన్స్ లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ తో కలిసి ఫ్లాట్ ఫార్మ్ మరియు రైళ్లల్లో ప్రయాణికులకు పాంప్లెట్స్ పంచిపెట్టి మానవ అక్రమ రవాణా పైన అవగాహన కలిగించడమైనది.ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ అధ్యక్షత వహించడమైనది. ముఖ్య అతిథి గా మహిళా డీఎస్పీ శ్రీలత , ప్రొఫెసర్ డి సాయి సుజాత, ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, డీసీపీఓ శివ శంకర్ మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవం పై స్టేకు హోల్డర్స్ సమన్వయ సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీలత మాట్లాడుతూ పిల్లలు మరియు మహిళలు ఈ అక్రమ రవాణా లో చిక్కుకుని అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సమాజంలో జరుగుతున్నటువంటి దురాచారాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మానవ అక్రమ రవాణా వల్ల కలిగే నష్టాలు, మరియు అక్రమ రవాణాకు పాల్పడే వారికి విధించే కఠిన శిక్షల గురించి వివరించారు. సైబర్ నేరగాలని తప్పించుకోవడానికి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సమాచారం అందించాలని తెలియజేశారు.ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలు మరియు మహిళలు ఈ అక్రమ రవాణా లో చిక్కుకుని అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సమాజంలో జరుగుతున్నటువంటి దురాచారాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మానవ అక్రమ రవాణా వల్ల కలిగే నష్టాలు, మరియు అక్రమ రవాణాకు పాల్పడే వారికి విధించే కఠిన శిక్షల గురించి వివరించారు.ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా సమాజంలో తీవ్రమైన నేరమని, ఇది ఒక వ్యాపారంగా మారిందని, దీనివల్ల అనేక మంది యువతీ యువకులు తన జీవితాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ రకాల పనుల కోసం, ఇతర కార్యకలాపాల కోసం ఏజెంట్ల ద్వారా రైళ్లలో ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి యువతీ యువకులను తరలించడం వంటి వివిధ రూపాల్లో మానవ అక్రమ రవాణా జరుగుతుందని ఆయన తెలిపారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడే ప్రతి ఒక్కరికీ కఠినమైన చట్టపరమైన శిక్షలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. రైళ్లలో పిల్లలను తీసుకెళ్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే 1098 మరియు 1800 1027 222 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. రైలు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సమాజంలో మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రగతి సంస్థ సిబ్బంది జానపద పాటలతో చదువు యొక్క గొప్పతనాన్ని, పిల్లల ఎదుగుదలను మరియు వారి నైపుణ్యాన్ని వివరించారు. ఇతర డిపార్ట్మెంట్స్ నుంచి వచ్చినటువంటి ప్రముఖులు వారి యొక్క అనుభవాలను , నిజజీవితంలో జరుగుతున్నటువంటి ఎన్నో రకాల కేసులను వివరిస్తూ భవిష్యత్తులో మానవ అక్రమ రవాణాను అకట్టడంలో మన వంతు పాత్ర ఎలా నిర్వర్తించాలి అనే ధోరణిలో సలహాలను మరియు సూచనలు ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిడిపిఓస్ శాంతి దుర్గ, సుధారాణి, కృష్ణవేణి, ఆర్పిఎఫ్ ఎస్సై రామకృష్ణ రెడ్డి మరియు సిబ్బంది , ఎం ఎల్ ఎస్ ఏ నుండి అడ్వకేట్ వజ్రాల చంద్రశేఖర్, ఏ ఎల్ ఎస్ ఓ చంద్రశేఖర్ నాయుడు, పాస్ డైరెక్టర్ బాలకృష్ణ, మాస్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సునంద, విన్స్ డైరెక్టర్ ఆర్. మీరా,



ప్రగతి సంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ దేవేంద్ర, పరివర్తన ప్రెసిడెంట్ అమరనాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రమణ మరియు సిబ్బంది, ఆధార్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎంఎస్ రఫీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య, , కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మధు కుమార్ లత మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న మంత్రాలయం శ్రీధర్ స్వామి, సుధామణి

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయంలో ఉన్న శ్రీధర్ స్వామి, సుధామణి దంపతులు నిజాయితీ చాటుకున్నారు. శ్రీ పరిమళ విద్యానికేతన్లో చదువుతున్న నందవరం మండలం కైరవాడికి చెందిన సుజాత కుమారుడు గణేశ్కు చెందిన తల్లికి వందనం డబ్బులు శ్రీధర్, సుధామణి వారి ఖాతాలో జమాయ్యాయి. వారు నిజాయితీగా తమ ఖాతాలోని డబ్బులను ఎస్ఐ శివాంజల్ చేతుల మీదుగా గణేశ్ తల్లికి అందించారు. నిజాయితీ చాటుకున్న సుధామణి దంపతులను ఎస్ఐ అభినందించారు



# వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే ప్రధాన లక్ష్యం

## ఉల్లాస్ ఫేస్ -2 అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్




అనంతపురం(విజయసారథి):జిల్లాలోని వయోజనములందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడవే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ ఫేస్ - 2 అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ పిలుపునిచ్చారు.బుధవారం అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లోని నూతన సమావేశ భవనంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 20 25 - 26 సంవత్సరంనకు సంబంధించి ఉల్లాస్ ఫేస్ - 2 అక్షర ఆంధ్ర జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో 1,25,578 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడవే లక్ష్యసాధన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వయోజనులకు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు బోధన అభ్యాసన కార్యక్రమం చేపట్టడంజరుగుతుందన్నారు.అలాగే బోధన వాచకములతో పాటు దృశ్య శ్రావణ వీడియోలు మరియు అభ్యాసన పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికై సంబంధిత అధికారులు సమన్వయంతో పరస్పర సహకారాలు అందిపుచ్చుకొని జిల్లాలో ప్రథమస్థానంలోఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2023 సంవత్సరంలో నిర్వహించిన క్యాస్ట్ సర్వే ద్వారా జిల్లాలో 15 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 3,76, 734 మంది నిరక్షరాశులను గ్రామ వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 20 25- 26 సంవత్సరంలో ఆసక్తిగల 1,25,578 మంది వయోజనులను నిరక్షరాస్యులుగా ఎంపిక చేసి వారందరినీ అక్షరాస్యులుగా చేయడానికి అవసరమైన మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండో విడతగా అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ఈనెల 20 నుండి మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ ని గుర్తించి వారికి మ్యాచింగ్ బ్యాటింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటరీ టీచర్ నుఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం వయోజన విద్య ఉపసంచాలకులు సంపంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 26 నుండి ఆగస్టు 6వ తేదీ వరకు మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ కి మరియు రిసోర్స్ పర్సన్స్ కి శిక్షణా కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శైలజ, విద్యాశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, ఎంపీడీవోలు డిఆర్డిఏ ఏపీఎంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు మెప్మా మరియు వయోజన విద్య సిబ్బంది శ్రీధర్ సూర్యనారాయణ ,రమణ పరమేశ్వరప్ప, రవి లక్ష్మీనారాయణ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

హైదరాబాద్,జూలై30: బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు.

# యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్

## ఏపి రాష్ట్ర విద్యార్థి విభాగం (ఎన్.ఎస్.యు.ఐ) అధ్యక్ష పదవి నుంచి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి గా పదోన్నతి

## నియామక ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ అధిష్టానం

కర్నూలు(విజయసారథి):యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్ ని అధిష్టానం నియమించినది. బుధవారం ఢిల్లీ నుండి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన నాగమధు యాదవ్ ను జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. నాగమధు యాదవ్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా నాకు జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారని నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్టానం పెద్దలు యువ నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవురు, ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు యన్ రఘువీరా రెడ్డి, కొప్పుల రాజు, గిడుగురు రుద్రరాజు కి, జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి ఢిల్లీ స్థాయిలో మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తానని నాగమధు యాదవ్ తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ మాట్లాడుతూకర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థి ఉద్యమ నేత ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు నుంచి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియామకం పొందిన సందర్భంగా నాగ మధు యాదవ్ గారికి కర్నూలు జిల్లా ఎన్ ఎస్ యు ఐ విభాగం అభినందనలు తెలియజేయు చున్నదని గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు నిర్వహించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం చాలా అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విభజన హామీలు, నిరుద్యోగ, పరిశ్రమల ఏర్పాటుకై సమాజంలో పలు సమస్యలపై పోరాటాలకు సిద్ధం అవుతారని తెలిపారు. జాతీయస్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషకరమని తెలిపారు. భారత్ జోడో యాత్రలో శ్రీ రాహుల్ గాంధీ గారితో పాదయాత్ర చేయడం సంతోషకరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల నాయకులు శ్రీనివాస్, సాయి కుమార్ యాదవ్ ,ధోని రాజు, మహేష్, విజయ్, నూర్ భాషా, రవి సుబ్బయ్య, జంబులయ్య, నవీన్, ప్రకాష్, తదితరులు అభినందనలు తెలియజేశారు.



# ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్ సురేష్




కడప(విజయసారథి):ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు అవకాశాలను అందిపుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్. సురేష్ అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మహిళ పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్.సురేష్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలని కోరారు. ఎంఎస్ ఎంఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్సీ ఎస్టీ యూనిట్లు అన్ని రీయింబర్స్‌మెంట్ పథకాలలో నమోదు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రుణాలు ప్రయోజనాలను పొందేందుకు పూర్తి మద్దతు ఇవ్వడానికి బ్యాంకులు పారిశ్రామిక సంస్థలు ముందుకు రావాలన్నారు. అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఇంట్రాక్షన్ జరిపి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఆంధ్ర తెలంగాణలలో అన్ని జిల్లాల వ్యాపార సంఘాలు ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకర్లతో మరియు ప్రభుత్వ ఏజెన్సీలతో ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.75 కంటే ఎక్కువ ఎస్సీ ఎస్టీ ఎం ఎస్ ఎం ఈ అవగాహన సదస్సులలో పాల్గొని ఎస్సీ ఎస్టీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ సభ్యులు వసంత్,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి నగరంలో వినాయక నిమజ్జనం రోజున మద్యపాన నిషేధం

## మద్యం షాపుల నియంత్రణ కొరకు జిల్లా కలెక్టర్ కు వినతిని అందజేసిన తిరుపతి పట్టణ వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్

తిరుపతి(విజయసారథి):ఆగస్టు 27 వ తేదీ నవినాయక చవితిని పురస్కరించుకుని ఆగస్టు 31న నిమజ్జననీ రోజున నగరంలో మద్యపాన నిషేధం , మద్యం షాపుల నియంత్రణ చేయాలని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ.. గడచిన 24 సం?లుగా ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి పట్టణంలో దేశంలోని ప్రధాన నగరాలకు సమానంగా వినాయక చవితి ఉత్సవాలను, సామూహిక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలను, ప్రశాంతముగా, క్రమశిక్షణతో, నిర్విఘ్నంగా నిర్వహించుకొనుచున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 27 న వినాయక చవితిని పురష్కరించుకొని తిరుపతి నగరంలో చుట్టుప్రక్కల సుమారు 1000 గణేశ ప్రతిమలను ప్రతిష్టించి వేడుకగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం 5వ రోజు అనగా 31.08.2025 తేదీన ఊరేగింపులు జరిపి సామూహికంగా వినాయక సాగర్, చెన్నాయగుంట చెరువు, దామినేడు చెరువు, గొల్లపల్లి నందు వినాయక ప్రతిమలను నిమజ్జనము చేయనున్నామని తెలిపారు. ఇందుకోసం లైటింగ్, బారికేడింగ్, ప్రథమ చికిత్స, పోలీసు బందోబస్తు, తదితరములకు తగు ఆదేశములు జారీ చేయగలరని కలెక్టర్ ను కోరారు. తిరుపతి నగరానికి వున్న ప్రత్యేకత దృష్ట్యా, సుమారు 30వేల మంది పాల్గొనే అవకాశం ఉందని, సామూహిక నిమజ్జనం కొరకు ఆగస్టు 31న తిరుపతి నగర పరిధిలో మద్యం షాపులు నియంత్రణ / మూసివేయించేందుకు టపాకాయలు నిషేదము, తగిన ఉత్తర్వులు మంజూరు చేయాలని ఉత్సవ కమిటి తరపున కోరుతూ వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్.సి.మునికృష్ణ , కరాటే శ్రీనివాస్, ఆకుల సతీష్, గుండాల గోపి, చెన్నం నవీన్ , పార్థు, రెడ్డి బాబు, ఆనంద్, వాసు, భాస్కర్ నాయుడు,సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు




తిరుపతి(విజయసారథి):చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా పై అవగాహన కార్యక్రమం జరిగినది. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆదేశాల మేరకు జన జాగృతి సేవాసమితి ఫౌండర్, బిజెపి మహిళా మోర్చా డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది బాల జ్యోతి విచ్చేశారు. ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలోని చిన్నారులు ఉపాధ్యాయులు మరియు సంస్థ జనరల్ సెక్రెటరీ ఎ. కవితరాణి బాలజ్యోతి కి స్వాగతం పలికారు. బాలజ్యోతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఎక్కువగా పిల్లలు మహిళలు వృద్ధులు పై జరుగుతున్నది. ఈ మానవ అక్రమ రవాణా పై ప్రతి ఒక్క బిడ్డ అవగాహన కలిగి ఉండాలి సమాజంలో ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారితో మాట్లాడకుండా వారు ఇచ్చిన వస్తువులు తీసుకోకుండా పిల్లలపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా వెంటనే అరవాలి.100మరియు 1030 హెల్ప్ లైన్ లకి ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలి. తల్లిదండ్రులు చెప్పినట్లు సంస్థలోని పెద్దవారు చెప్పినట్లు మెలగాలి. అని పిల్లలకు అర్థమయ్యే విధంగా క్షుణ్ణంగా తెలియజేసి మానవ అక్రమ రవాణా ఫ్ల కార్డులను వాటి మీద ఉన్న స్లోగన్స్ పిల్లల తో చదివించారు. సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులు కూడా ఎక్కడో ఒకచోట మానవ అక్రమ రవాణాకు మరియు బానిసత్వంకు గురి అయి అక్కడ నుంచి విడుదలై సంస్థలో ఆశ్రయం పొందుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్క బాల బాలికలు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని కొత్త వ్యక్తులతో మాట్లాడకూడదని వారిచ్చిన వస్తువులు తినకూడదని పాఠశాలలో జరిగే విద్యను బాగా గ్రహించగలిగితే మంచి ఏది చెడు ఏది అని సులభంగా తెలుసుకోగలరని పిల్లలచే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి పాట ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో చైతన్య సేవా సంస్థ ఉపాధ్యాయుల బృందం మరియు ఉపాధ్యాయేతర బృందం ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల పిల్లలు పాల్గొన్నారు

# సమాచార శాఖ ఓపెన్ టాప్ వాహనానికి ఆగస్టు 18న బహిరంగ వేలం

విశాఖపట్నం(విజయసారథి):సమాచార పౌర సంబంధాల శాఖ విశాఖపట్నం కార్యాలయంలోని ఓపెన్ టాప్ వాహనానికి ఆగస్టు 18వ తేదీ ఉదయం 11.00 గంటలకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ ఓ ప్రకటనలో తెలిపారు. కాలపరిమితి ముగిసి, నిరుపయోగంగా ఉన్న స్వరాజ్ మజ్దా ఓపెన్ టాప్ ఏపీ 31 టీయు 1495 (2008 మోడల్) వాహనాన్ని యథావిధిగా బహిరంగ వేలం వేసేందుకు నిర్ణయించామని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5,000 ధరావతు సొమ్ము చెల్లించాలని, వేలం దక్కించుకున్న వారు జీఎస్టీతో పాటు మొత్తం నగదు వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. కార్యాలయ పని వేళల్లో వాహనాన్ని పరిశీలించుకోవచ్చన్నారు. వేలం వేయుటకు, రద్దు పరుచుటకు కార్యాలయ అధికారికి అధికారం ఉందని, వివరాలకు ఫోన్ 9642714155 నంబరును సంప్రదించవచ్చని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ సూచించారు.

# అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం ఇన్ యాక్టివ్ ఉన్నరైతుల ఎన్పిసిఐ ఖాతాలను వెంటనే పునరుద్ధరించండి

## ఎన్పిసిఐ ఖాతాల మ్యాపింగ్ తప్పనిసరి

## పెండింగ్ ఈ-కెవైసిని తక్షణం పూర్తి చేయాలి

## అర్హులైన రైతులు.. ఒక్కరు కూడా మిస్ కారాదు

## అన్నదాత సుఖీభవ అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

## జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

## నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించండి

## :జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల(విజయసారథి):అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం ఇన్ యాక్టివ్ ఉన్న రైతుల ఎన్పిసిఐ ఖాతాలను వెంటనే పునరుద్ధరించుకునేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అన్నదాత సుఖీభవ, యూరియా లభ్యత అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన రాష్ట్రంలో ఉన్న రైతులకు ఆర్థిక స్వావలంబన కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా చేయూత ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 2.07 లక్షల మంది రైతులకు ఉన్నారని, అందులో 1.97 లక్షల మందికి ఈకెవైసి, ఎన్పిసిఐ ఖాతాలు మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులకు కూడా వెంటనే ఈకెవైసి, ఎన్పిసిఐ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకంనకు సంబంధించి నగదు లబ్ది రైతుల ఖాతాలో జమ చేసేలా అనునిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలో వివిధ మండలాలలో ఇంకను 2,463 రైతులకు ఈకెవైసి పెండింగ్ ఉన్నాయని తక్షణం వాటిని పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్పిసిఐ ఇన్ ఆక్టివ్ మరియు నాట్ మ్యాపింగ్ కు సంబంధించి దాదాపు 6వేల మంది ఉన్నారు. స్థానిక బ్యాంకర్ల తో మాట్లాడి ఎక్కడైతే రైతుకు ఖాతా ఉంటుందో ఆ బ్యాంకులో వారి ఆధార్ నంబరు, ఫోన్ నంబరు, ఖాతాకు మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొలిమిగుండ్ల, మిడ్తూరు, ప్యాపిలి, డోన్, ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, అవుకు, గోస్పాడు, చాగలమర్రి, పాణ్యం, బనగానపల్లె, రుద్రవరం, సిరివెళ్ల, సంజామల మండలాలలో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన బ్యాంకులలో యాక్టివ్ చేయించడంతోపాటు, ఎన్పీసీఐ పోర్టల్ లో డేటా అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 700 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, వాటితోపాటు ఇంకా అదనంగా 1300 మెట్రిక్ టన్నుల యూరియా కూడా జిల్లాకు వస్తోందని, ఇదంతా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా నానో యూరియా పై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒక బ్యాగ్ యూరియా అర్థ బాటిల్ నానో యూరియాకు సమానమన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించి నానో యూరియా వినియోగం దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కు సంబంధించిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అందజేసే యూరియాల వివరాలను తప్పనిసరిగా ఈ పాస్ యంత్రంలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులను అందజేసి వారిని ప్రోత్సహించే దిశగా కృషి చేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్లో జెసి సి. విష్ణు చరణ్, ఆర్డీవోలు తాసిల్దార్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, మార్క్ఫెడ్, ఎల్డీఎం, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com